# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*


సప్తమ
ఉత్తర
అమెరికా
తెలుగు
సమ్మేళనము
జూలై 1,2-'89
హ్యూస్టన్,
టెక్సస్
జయప్రదం
కావాలి
—తె.క.స



WE WISH FOR
THE SUCCESS
OF
SEVENTH
NORTH
AMERICA
TELUGU
CONFERENCE
JULY 1,2,-'89
HOUSTON,
TEXAS
— TFAS —

క్రొత్త సీరియల్
నవల......
(21 వ పేజీలో)
"ఇందుప్రియ"
పాటిబండ్ల
విజయలక్ష్మి


TFAS
APPLICATION
FORM. P.32



TFAS
C/O RAMA K. CHALIKONDA
1650 OHIO AVENUE
NORTH BRUNSWICK, NJ 08902



Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit# 55
SOMERSET, NJ


CUR L
MURTHY BHAVARAJU
1061 VAIL RD.
PARSIPANNY NJ 07054

JULY 1989

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి 6 జూలై 1989 సంచిక: 7

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

Annual Events
Ms. Madhavi Vemuri
(201) 251-4983

Membership Services
Ms. Prema Reddy
(201) 876-9138

Special Programs
Dr. M.D.N. Rao
(201) 627-8245

Philanthrophic Projects
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

Youth Activities
Ms. Bharathi Kintala
(201) 580-0991



Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


## మా మాట:

1977 లో ప్రారంభమైన ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనములకు ఈ సంవత్సరం ఏడు సంవత్సరములు నిండాయి. ముందు ముందు ఇంకా మహోన్నతంగా, వైభవంగా జరగాలని కోరుతున్నాము. ఎంతో మంది కళాకారులతో విభిన్న తెలుగు ప్రజలతో మహనీయమైన తెలుగు సంస్కృతులతో అలరారు ఈ సమ్మేళనములు మన యువ తరమునకు చేయూత నివ్వగలదనే విశ్వసిస్తున్నాం.

మన యావన్మంది సభ్యులు, తెలుగుజ్యోతి సంపాదక వర్గ సభ్యులు శ్రీ భావరాజు పరబ్రహ్మమూర్తి గారు ఉత్తర అమెరికా కర్ణాటక సంగీత సమాఖ్య ఉపాధ్యక్ష పదవికి ఎన్నికైన తరుణంలో అభినందనలు తెలుపుతున్నాం.

మనం ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో జరుపుతున్న మినీకథల పోటీ మే 15 న ముగిసింది. ఆగస్టు నెలనుండి బహుమతి పొందిన కథలను, వ్యంగ్య చిత్రములను ప్రచురించగలం —

— కె.ర. —
తెలుగుజ్యోతి.

## విషయ సూచిక:—


1. మా మాట ........ 2
2. నవమి .. కథ .... శరచ్చంద్ర ........ 3
3. మా గురించి ........ 5
4. తాకట్టులో ఆయుధం .. కథ .. బొల్లిముంత నాగేశ్వరరావు ........ [illegible]
5. YOUR TAXES ... DAMA VENKAIAH ........ 11
6. గళ్ళనుడికట్టు -17 .. బంగారు సరోజినీదేవి ........ 13
7. What is soft - Poem .. LAXMI VADLAMUDI ........ 13
8. మదరమ్మ ... కథ ... డాక్టర్ యశస్వి ........ 15
9. బొమ్మల్ని బారుసూ .. కథ ... ఇ.టి. రమణారెడ్డి ........ 17
10. దొంగ .. కథ. ప్రమాదాకర్ ........ 17, 19
11. లక్ష్మణం .. గేయం .. ఇంద్రగంటి జానకీబాల ........ 18
12. వీరుడు .. డా. ఆర్వియస్. సుందరం ........ 18
13. QUESTION OF THE MONTH ........ 18
14. 20 QUESTIONS .... KU RAO ........ 9
15. యోగమాయ .. పురాణకథలు .. ప్రయాగ రామకృష్ణ ........ 18
16. శ్రీకృష్ణ జననం .. " " ........ 19
17. ఇందుప్రియ .. సీరియల్ నవల .. పాటిబండ్ల విజయలక్ష్మి ........ 21, 23, 24, 25
18. CARNATIC MUSIC ASSOCIATION ........ 27
19. MATRIMONIAL ........ 29
20. స్పర్శ ... కథ ... కే. సరోజ ........ 30, 31
21. చిత్రము - చేతికదురు .. గేయం. శిష్ట్లా సత్యనారాయణ ........ 31
22. దూరపుకొండ .. కథ .. మాధవి. సనారా ........ 33
23. ANSWERS TO 20 QUESTIONS ........ 35


*Please Patronize our Advertisers*


EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.

PLEASE PATRONIZE OUR ADVERTISERS......


INDIANS IN USA
— SAJNANI
COURTESY OF AIINA —


The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

శ్రీరామ నవమి వచ్చేస్తోంది—

ఎండలు విపరీతంగా మండిపోతున్నాయ్—

నీటి ఎద్దడి ప్రారంభమైంది.

బావులన్నీ ఎండిపోయాయి. కార్పొరేషన్ కుళాయిల్లో ఎప్పుడో అర్ధరాత్రి నాలుగు చుక్కలు మాత్రం వస్తున్నాయి.

నీటి ఎద్దడి మూలంగా ప్రజానీకానికి చిక్కటి పాలు దొరుకుతున్నాయి. కాని వాళ్ళు దాన్ని ఆస్వాదించే పరిస్థితుల్లో లేరు. నీరు టాంకులకు ఎగబడి, సంపాదించుకోవడంతోనే సరిపోతోంది సమయమంతా.

మరొక్క ఆర్నెల్లు ఎండలిలాగే వుంటే భాగ్యనగరం బండలైపోయి, బండల ఖరీదు విపరీతంగా తగ్గిపోతుందని ఓ 'ఆషామాషీ' పత్రికలో యువజర్నలిస్టొకతను జోకేసాడు—

[redacted]

అట్లాంటి ఓ మిట్ట మధ్యాహ్నం వేళ బయల్దేరాడు పరమేశం- ఇంటింటికీ - రామనామ స్తోత్రం చేస్తూ—

''ఏమండీ - రేపు శ్రీరామ నవమి కదా! మన కాలనీలో బ్రహ్మాండంగా ఉత్సవము చేద్దామనుకుంటున్నాను -ఏదో మీకు తోచినంత'' అంటూ-

కాలనీ ప్రజలంతా విపరీతంగా సంతోషించారు. ఏదో 'భక్తి' కొద్దీ అని పెద్దవాళ్ళు, 'రక్తే'మైనా దొరుకుతుందేమోనని చిన్నవాళ్ళు విపరీతంగా చందాలిచ్చారు.

పానకానికంటూ ఇంటింటి నుండి ఓ మరచెంబు మంచి నీళ్ళు కూడా సంపాదించాడు.

** ** **

మర్రోజు శ్రీరామ నవమి.

మైకులతో, రాముడి పాటలతో కాలనీ అంతా దద్దరిల్లిపోయింది. ఓ పెద్ద షామియానా వేయించి, లోకల్ ఎమ్మెల్లేగార్ని, ఆయన సతీమణిని పీటల మీద కూర్చోపెట్టి సీతారామ కళ్యాణం చాలా గ్రాండ్‌గా జరిపించాడు పరమేశం. అందరికీ వడపప్పు, ఓ ఉద్ధరిణెడు పానకం ఇప్పించాడు. కాలనీవాళ్ళంతా సంతుష్టి చెంది ఇళ్ళకు వెళ్ళారు.

''ఇదుగో కాంతం - నాలుగు బిందెలు 'నవమి' నీళ్ళు
మిగిల్నాయి - జాగ్రత్తగా వాడు -డబ్బులాగా మంచినీళ్ళని ఖర్చుచేయకు సుమా'' అన్నాడు పరమేశం భార్యతో—


'నవమి నీళ్ళేమిటండి?' అంది కాంతం విస్తుపోతూ-

''అదేనే - నవమి పేరు చెప్పి 'న'ల్గురి 'వ'ద్ద నుంచి (తెచ్చి) 'మి'గుల్చుకున్న నీరు'' అన్నాడు పరమేశం నవ్వేస్తూ-


''ఔరా!'' అంటూ ఆశ్చర్యంగా బుగ్గన వేలేసుకుంది కాంతం—

''కనీసం నాలుగు బిందెలైనా మిగలకపోతే ఇంత కష్టమెందుకు పడ్డానంటావు చెప్పు? ఏమి చేస్తాం— 'నూరు విద్యలూ నీరు కోసమే'నన్నది ఈ కాలం సామెత'' అన్నాడు పరమేశం మరచెంబెత్తుకొని గటగటా నీళ్ళు తాగుతూ.




"కళ్ళజోడు పెట్టుకుంటే ఆడవాళ్ళు అందంగా వుంటారా?"
"అది వాళ్ళ ఫ్రేముని బట్టి వుంటుంది బాబూ!".




హాస్యప్రియ నుండి - కృతజ్ఞతలతో




- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- **CHAINS, COINS etc.**
- **PEARLS • CORAL**
- **JADE • GARNET**
- **CRYSTALS etc.**

- **FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

---

# Message to Non-Resident INDIANS WORLDWIDE

**YOU CAN EARN INTEREST ON NRI DEPOSITS IN INDIA**

**UPTO 17.92% PER ANNUM ON YOUR NON-RESIDENT RUPEE (NRE) DEPOSITS**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**UPTO 11.34% PER ANNUM ON FOREIGN CURRENCY NON-RESIDENT (FCNR) DEPOSITS**
(Yield for a 3-year deposit with reinvestment plan)

The deposits are:
- Repatriable.
- Free of income tax and wealth tax in India.
- Free of gift tax for gifts to close relatives.

There are various attractive schemes to suit individual needs.

For details and personalized service contact any of our nearest overseas branches or any of our 1701 branches in India.

Effective FCNR Rates From August 1, 1988 US$

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 1 Year | 9.50% | 9.73% |
| 2 Years | 9.75% | 10.49% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया Bank of India
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

Call for Further Information
Our Toll-Free Number: **1-800-232-2828**
(Outside New York)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India.

IN U.S.A. and WEST INDIES contact:

**NEW YORK BRANCH**
277 Park Avenue
New York, NY 10172
(212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
555 California Street
Suite #4444
San Francisco, CA 94104
(415) 956-6326

**WEST INDIES BRANCH**
P.O. Box 694
Grand Cayman
Cayman Islands
West Indies

**మా గురించి** : 1984వ సంవత్సరములో స్థాపించబడిన తెలుగు కళా సమితి దినదినప్రవర్ధమానము చెందుతూ, ఇప్పటికి 230 యావజ్జీవ సభ్యులతోను, సుమారు 130 సాధారణ సభ్యులతోనూ అలరారుతున్నది. సంవత్సరములో దీపావళి, ఉగాది, వినాయక చవితి, వనవిహారం, వేసవి, శీతాకాల సాంస్కృతిక కార్యక్రమములే గాక మన సంస్కృతి ఉట్టిపడేట్టు, కుమారి శోభానాయుడు బృందం, ఈమని శంకరశాస్త్రి వీణా బృందం, సనత్ నగర్ సాంస్కృతిక సంఘం పౌరాణిక నాటక బృందం, మాండొలిన్ (శ్రీనివాస్ యొక్క) మాండొలిన్ వాయిద్య బృందం, వంశీ ఆర్ట్ థియేటర్స్ వారి సాంస్కృతిక బృంద పర్యటనలను ఏర్పాటు చేసింది. ఇతర సంఘముల సహకారంతో మరెన్నో కార్యక్రమములను నిర్వర్తించింది. ప్రతి సంవత్సరం సంగీత మూర్తిత్రయ దినోత్సవములను జరుపుతూ పెక్కుమంది యువ సంగీత కళాకారులను గుర్తింపుకు తెస్తున్నది. నృత్య పోటీలను ఏర్పాటు చేసింది. మదరాసులోని రాజాలక్ష్మీ ఫౌండేషన్ వారి సహకారంతో రాజాలక్ష్మీ అవార్డు గ్రహీతలను అమెరికాకు ఆహ్వానించి కే.వి. రెడ్డి - జ్యోతి రెడ్డి అవార్డును బహూకరిస్తున్నది. ప్రతినెలా తప్పనిసరిగా "తెలుగు జ్యోతి" మాసపత్రికను వెలువరిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్రజ్యోతి యాజమాన్య సహకారంతో మినీ కథల పోటీలను, వ్యంగ్య చిత్రముల పోటీలను నడుపుతున్నది. ఈ బహుమతుల కయ్యే ఖర్చులను ఉదారులయిన సభ్యులు, సభ్యేతరులు ప్రతియేడాదీ చందాలిస్తున్నారు. అమెరికాలో 30 రాష్ట్రాలకు ప్రతినెలా వితరణ చెందే తెలుగు మాసపత్రిక "తెలుగు జ్యోతి" ఒకటే. ఇందులో అందరి తెలుగువాళ్ళ అభిరుచులకు తగిన రచనలను ప్రచురిస్తున్నాం. ఈ నెలనుండి (జూలై, '89) ప్రప్రథమంగా సీరియల్ నవల ప్రచురితమవుతున్నది. "తెలుగు జ్యోతి"కి ప్రప్రథమ వంశీ అవార్డును బహూకరించారు. ఉత్తర అమెరికాలో శాశ్వతముగా నివాసము కల్పించుకున్న (నివసిస్తున్న) తెలుగువాళ్ళకు, ముందుతరముల వారికీ తెలుగు సంస్కృతిని గురించి తెలియజెప్పడం తెలుగుజ్యోతి ధ్యేయం. మీ యందరి ప్రోత్సాహంతో సహకారంతో ఈ జ్యోతి మరింత దేదీప్యమానంగా వెలుగొందగలదని ఆశిస్తున్నాం. తెలుగు కళా సమితిలో సభ్యత్వము స్వీకరిస్తే (సభ్యత్వపు దరఖాస్తు ... 32వ పేజిలో వుంది) తెలుగు జ్యోతి ఉచితముగా పంపబడును. మీ మీ సలహాలను తెలియజేయండి. మన సంస్కృతి పోషణకై నడుముకట్టండి ... కి.ర.

---

సప్తమ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనపు సందర్భములో విచ్చేసిన శ్రీమతి ఉమా రామారావు, కూచిపూడి నాట్య బృందం, ప్రఖ్యాత సినీ నటుడు చంద్రమోహన్ నట బృందం, ఇతర కార్యక్రమములను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నవి. స్థల, కాల నిర్ణయములు జరిగిన వెంటనే మీకు తెలియచేయగలం ...


BANK OF BARODA

**We bring you 78 years of service.**
**Dedication and Experience...**
**...We bring you our image —**

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:

1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

**Livingston Pediatrics**
(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

*******************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*******************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

**PAUL R. RAJAN**

**ATTORNEY AT LAW**

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar

(201) 937-4777

**KASTHURI POTHIRAJ, M.D.**

**OBSTETRICS AND GYNECOLOGY**

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

# తాకట్టులో ఆయుధం!

—బొల్లిముంత నాగేశ్వరరావు



'తలదిండి' గ్రామంలోని భద్రయ్య ఇల్లు అన్ని టికంటే ఎత్తుగా కనిపిస్తుంది. ఇంటిచుట్టూ అశోకవృక్షాలు ఇంటికంటె ఎత్తుగా పెరిగాయి. ఎత్తుగా వుండే ప్రహరీకి ఇనుప గేటు వుంది. ప్రహరీ గోడల కటూ- ఇటూ రెండు సింహాల బొమ్మలు వచ్చే జనంవంక నోర్లు తెరుచుకుని తమ నీలికళ్ళతో నిశితంగా చూస్తుంటాయి.

ఆ బొమ్మలంటే భద్రయ్య కెంతో ఇష్టం. వాటి మీద దుమ్ము పేరుకుందని గమనించగానే పనిమనిషిని ఎక్కించి శుభ్రంగా కడిగించేవాడు. కడిగిన ఆ బొమ్మల్ని బజారులో కొచ్చి తృప్తిగా చూసుకునేవాడు.

ఇంటి వరండాలో భద్రయ్య కూర్చునేందుకు ఒక ఈజీ ఛైర్, వచ్చిన జనం కూర్చునేందుకు బారుగా వుండే బల్లా ఎప్పుడూ సిద్ధంగా వుంటాయి. భద్రయ్య రోజులో అయిదారు గంటలు అక్కడే కూర్చొని వుంటాడు.

మనిషికి ముందు కొచ్చినట్టు కనిపించే పొట్టా, బుర్ర మీసాలు ప్రత్యేక లక్షణాలు. ఇంటి దగ్గర కూర్చున్నప్పుడు మాత్రం వంటి మీద ఎప్పుడూ చొక్కా వుండదు.

భద్రయ్య ఇంటి లోపలికెళ్తే ఆ ఇంటికి తగ్గ ఆధునికమైన అలంకారాలు కనపడవు. గదుల నిండా ఇత్తడి బిందెలూ, రాగి కాగులూ, బాయిలర్లూ, కడవలూ, చెంబులూ ఒక పద్ధతిలేకుండా పడి వుండేవి. వాటి మీద సిరాతో వ్రాయబడిన ఒక నెంబరు మాత్రం వుండేది. ఆ నెంబరు తాలూకు మనిషి పేరూ, ఇచ్చిన పైకమూ, తేదీ మాత్రం ఒక బారుగా వుండే పుస్తకంలో వివరంగా, గుండ్రంగా భద్రయ్య వ్రాసుకునేవాడు!

ఈ సామాన్ల భద్రత కోసమే అన్నట్టు భద్రయ్య ఇంటిని గట్టిగా కట్టించాడు. కిటికీలు పెద్దగా వుండవు. వెంటిలేటర్లు అసలు లేవు.

ఇంట్లో నడివయసుకు చేరిన భార్యా, పట్నంలో చదివే కొడుకూ, పెళ్ళై అత్తవారింటికి చేరిన కూతురు ఆయనకున్న చరాస్తులు.

పొలం కూడా కొని కొంత స్థిరాస్తిని ఏర్పాటు చెయ్యమని అటు కొడుకూ, ఇటు భార్యా ఆయన్ని అప్పుడప్పుడు అడుగుతుండేవారు. భద్రయ్య అందుకు అంగీకరించలేదు.

పొలం మీద వచ్చే రాబడి, తాకట్టు వ్యాపారం మీద వచ్చే రాబడి ప్రక్కప్రక్కన లెక్కించుకుని బేరీజు వేసుకునేవాడు.

పొలం కొంటే అంతా చిక్కే ...

పొలంలో పనులు చేసే కూలీలకు కూలి నలుగురితో పాటు ఇవ్వాలి. ఏ మాత్రం ఇరగ్గొసినా వాళ్ళు సమ్మెలనీ, నిరసనలనీ నానా గొడవా గుమ్మం ముందు చేస్తారు. తీరా కూలి ఇచ్చి పనులు చేయిస్తే... ఎకరం మీద ఏం రాబడి వస్తుంది? గాలివానల్నీ, ధూళివానల్నీ తట్టుకుని, తెగుళ్ళనీ, నీరు అందని భూమి పగుళ్ళనీ తట్టుకుని, ఎరువులు, కోత, నూర్పుడి ఖర్చులన్నీ భరిస్తే... ఇరవై వేలతో కొన్న ఎకరానికి ఇరవై బస్తాలు రావడం గగనమై పోతుంది. తీరా వచ్చాక మార్కెట్టులో గిట్టుబాటు ధర వుందా అంటే అదీ లేదు!

దళారీల దయాభిక్ష క్రింద ధాన్యం అమ్ముకోవాలి...

ఇరవై వేలు చేతి లో వుంటే... తాకట్టువ్యాపారంలో నెలకో పంట!

అదీ ఇంటి ముంగిట్లో ఈజీ ఛైర్‌లో కూర్చుని...

పొలం కొంటే ఎండలో, వానలో, చలిలో ఎప్పుడూ తిరగాల్సిందే. కూలీల్ని బతిమలాడాలి...

మరిప్పుడు తను చేసే వ్యాపారంలో, అదే కూలీలు పనులు దొరకని రోజుల్లో తన ముంగిట్లో కొచ్చి చేతులు కట్టుకు నిలబడుతున్నారు.

ఈ దేశంలో కావాల్సినంత పేదరికం వుంది. తాకట్టు వ్యాపారానికి పిసలైన ముడి సరుకది!

ఏ ప్రభుత్వ మొచ్చినా దేన్నయినా మార్చుతుం దేమోగాని, దీన్ని మాత్రం మార్చలేదు.

భద్రయ్యకున్న ధీమా అది!

ప్రభుత్వాలు దివాలాతీయవచ్చు..బ్యాంకులు దివాలా తీయవచ్చు! తనమాత్రం ఎన్నటికీ దివాలా తీయడు.

తీసినకొద్దీ పెద్ద దయ్యేది గుంటయితే..ఇచ్చినకొద్దీ పెరిగేది ఈ వ్యాపారం!

పది రూపాయిలిచ్చి ముప్ఫయి రూపాయిల వస్తువు తాకట్టు పెట్టుకోవచ్చు! ముప్ఫయి రూపాయిలిచ్చి వంద రూపాయిలు వస్తువు తాకట్టులో వుంచుకోవచ్చు!

డబ్బు తిరిగి వస్తే పది రూపాయిల వడ్డీతో వస్తువు తన దగ్గరే పెరిగి డబ్బుగా మారుతుంది.

భద్రయ్య అనేకసార్లు అనుకుని లోపల లోపల మురిసిపోయేవాడు. పొలం కొని వ్యవసాయం చెయ్యమన్న కొడుకునీ, భార్యనీ విచిత్రంగా చూసేవాడు.

తరాలు హాయిగా తాకట్టు వ్యాపారంలో బతికి పోవచ్చు. ఏ వ్యాపారానికైనా ఇల్లు వదలాలి. తన వ్యాపారానికి తన ఇంటికే ఇళ్ళన్నీ కదలి వస్తాయి. ఇల్లు అంటే భద్రయ్య దృష్టిలో మనుషులూ, సామాన్లూ.. అవి రెండూ తన దగ్గరికి కదలిరావడంతో భద్రయ్యకు ఇళ్ళే తన వద్దకు కదలివచ్చినట్టుగా తోస్తుంది!

తరాల అంతరం ... తన కొడుకు ఈ వ్యాపారం ససేమిరా వద్దని వాదిస్తాడు.

వాడి ముఖం...

వాడికేం తెలుసు...

కుర్రతనం - మధ్య వయసుకు చేరితేగాని తెలీదు.

భద్రయ్య ఆలోచించుకుంటూ వరండాలో కూర్చున్నప్పుడు పరమేశుడు పట్టె చేతుల్తో వచ్చి వినయంగా నిలబడ్డాడు.

తెలుగు జ్యోతి కథలను, రచనలను పంపండి. మన సంస్కృతిని వృద్ధి చేయండి.

* * *

పరమేశు బక్కగా వుంటాడు. కోపమొస్తే కాస్తంత తిక్కగా వుంటాడు. పెరిగిన గడ్డం గుబురుగా కనిపిస్తుంది. ముక్కు బారుగా, స్ఫుటంగా ఆ నల్లని వెంట్రుకలలో స్పష్టంగా కనిపిస్తుంది. చొక్కా ఎప్పుడూ వెయ్యడు. అలాగని అతడు వుండీ వెయ్యడని కాదు! లేక వెయ్యకపోవడవే...! చిరిగిన చేతుల బనియనూ, క్రింద ఎప్పుడూ మట్టిగోచీ బిగించిన పంచె పరమేశు వస్త్రాలంకరణ- దారాలుగా మారి పీచు తేలిన కండువా తలకు చుడతాడు. చెవులలో సగం కాలిన బీడీలుంటాయి.

బీడీని అతడెప్పుడూ ఒకేసారి కాల్చడు. రెండు దమ్ములు పీకి ఆర్పేస్తాడు. మిగిలినదాన్ని పొడుం రాలని విధంగా కాలినవైపు పైకి చూసేట్టు చెవుకీ, తలకీ మధ్య జాగ్రత్తగా అమర్చుకుంటాడు!

ఊరుకు బయట పరమేశు ఇల్లు వుంది. అతని ఇంటి గోడలు మట్టితో కట్టినవ్. ఇంటిలో మట్టి పాత్రలే ఎక్కువ! ఇటీవలే ఒక ప్లాస్టిక్ చెంబును ప్రయాసపడి కొన్నాడు. పరమేశు భార్య రమణమ్మ పేడ పోగు చేసుకొస్తుందిగానీ ఇల్లు ఎప్పుడూ అలకదు! పిడకలు చేసి ఎండబెడుతుంది. ఆ పిడకల్ని బస్తా వెలగట్టి ఊరులో అమ్ముకుంటుంది!

పరమేశు కూడా మట్టి పనే చేస్తాడు. ఉన్నవారి చేలల్లో గడ్డపనీ, చెరువులూ, కాలువలూ తవ్వే పనీ అతనికెక్కువ ఇష్టమైన పనులు. పరమేశు తండ్రి కూడా అదే పనులు చేసేవాడు. తండ్రి నుంచి సంక్రమించిన వారసత్వ ఆస్తి అతనికి పలుగూ, పారా, ఒక గొడ్డలి. అయితే, అతను ఎక్కువగా పలుగు, పారనే ఉపయోగిస్తుంటాడు.

పరమేశుకు ముగ్గురు పిల్లలు! తినే వయసులోనే వున్నారు. పనిచేసే వయసుకు రాలేదు. పరమేశు ఒక్కసారిగా వంద రూపాయిల్ని చూసింది మూడో పిల్లాడు పుట్టిన రెండో వారంలో...! ఈ ఊరి నర్సమ్మ పరమేశు భార్యను 'వ్యాన్'లో తీసుకుపోయి ఎర్ర త్రికోణం శస్త్రచికిత్స చేయించి అక్కడి అధికారులచేత వంద రూపాయిల్ని చేతిలో పెట్టించింది. అప్పుడు పరమేశుకు మూడో పిల్లాడు ముచ్చటగా కనిపించాడు.

తర్వాతి నెలల్లో వాడు పాలకేడ్చేప్పుడూ, 'ఆకలనే' పదాన్ని నేర్చుకున్నప్పుడూ పరమేశు చికాకుపడ్డాడు. అప్పుడప్పుడు కొట్టేవాడు.

అలాంటి పరమేశు ఈ రోజు భద్రయ్య ముందు నిలబడ్డాడు.

'ఏంటిరా ఇప్పుడొచ్చావ్?'

''ఇంటిదానికి జరం బాబుగోరూ! ఓ పది రూపాయిలియ్యండి. కట్టపడి తీరుత్తాను.''

''కష్టపడేప్పుడు ఏం తింటావ్?''

దీనికి పరమేశుకేం సమాధానం చెప్పాలో తోచలేదు. కాసేపు తలగోక్కున్నాడు. భద్రయ్య పక పకమంటూ నవ్వాడు.

''కాత్తి తిని కాత్తి తీరుత్తా నమకోండి.''

''ఇంతకీ వట్టి చేతుల్తో వచ్చావ్!'' భద్రయ్య అన్నాడు.

భద్రయ్య ఆ మాటంటాడని పరమేశుకు తెలుసు! అయినా తన దగ్గర మిగిలి ఏం లేవు. ఒక కడవ, ఇత్తడి బిందె, చెంబు, రెండు గ్లాసులు, ఒక వంట పాత్ర ఇత్తడిదీ అన్నీ భద్రయ్య ఇంట్లోనే వున్నాయి. అసలుకు అధికమైన వడ్డీ పుట్టి, ఆ పుట్టిన వడ్డీకి మరింత వడ్డీ పుట్టి అవన్నీ ఎప్పుడో చెల్లిపోయేయి.

కొందరికి కొన్ని విచిత్రమైన అలవాట్లుంటాయి. విచిత్రమైనా అవి సహజంగా వుంటాయి.

ఊరుకుపోయి తిరిగివచ్చే తండ్రి చేతుల్లో తినుబండారాల కోసం పసివాళ్ళు ఆశగా చూస్తారు! బల్ల క్రింద చేతులు పెట్టే భర్తగల భార్య ఆయన వస్తుంటే జేబుల వంక చూస్తుంది. దయగల తల్లి ఆలస్యంగా ఇంటికి చేరిన కొడుకు కళ్ళల్లో ఆకలిని చూస్తుంది!

వీళ్ళంతా ఒక రకమైతే ...

భద్రయ మరో రకం –

తన ఇంటికి ఎవరు వస్తున్నా చేతిలో ఏదైనా సామామందేమోనని ముందుగా చూస్తాడు. దాని మూడోవంతు లేక నాలుగో వంతు ధర ఎంతో ముందుగానే మనసులో నిర్ణయించుకుంటాడు. తన వ్యాపారం 'గ్రాఫ్'లోని లాభం లేఖ ఎంత వరకు ముందుకు పోతుందో ఊహించుకుని ఉత్సాహపడతాడు.

అలా ఉత్సాహపడే భద్రయ్య పరమేశుని నిరుత్సాహంగా చూశాడు. పైపెచ్చు వాడు పది రూపాయిలు అప్పుగా యివ్వమన్నందుకు అదిరిపోయి చూశాడు.

ఆ తర్వాత నెమ్మదిగా అన్నాడు!

''ఇంట్లో ఏం సామాను లేదురా?''

''ఇంకే మున్నాయ్ భద్రయ్య గోరూ ... పలుగూ, పారా తప్ప''

భద్రయ్య కాసేపు ఆలోచించాడు. నొసలు విచిత్రంగా చిట్లించాడు. తను ఇవ్వబోయే మనీకి కాస్తంత భద్రతను కలిపి -

'సరే ... అవే పట్రా!' అన్నాడు. ఆ మాటలు విని పరమేశు కొద్దిగా ఆశ్చర్యపోయేడు. తర్వాత ఆలోచించుకున్నాడు.

ముందు పని జరగాలి. మందుబిల్ల కొనాలన్నా చేతిలో పైసా లేదు. పిల్లలు నిన్నటి నుంచే ఆకలంటున్నారు. మట్టి పని ఇప్పట్లో దొరికేట్టు లేదు ...

మనసులో అనుకుని పరమేశు ఇంటికిపోయి పలుగు, పార భుజాన పెట్టుకుని బయలుదేరాడు. భర్త అలా బయలు దేరడంలో —

'పనేదన్నా దొరికిందా?' అంటూ అతని భార్య అడిగింది.

'దొరికింది' పరమేశు సమాధానం యిచ్చాడు. భర్త కంఠంలోని విసుగును గమనించి ఆమె పని దొరకలేదని అనుకుంది!

2

పరమేశుకు మేస్త్రీ గోవిందు కనిపించాడు. కనిపించి మంచి కబురు చెప్పాడు —

'రేయ్ పరమేశూ ... ఐలారం చెరువు తవ్వు పని నొప్పుకొచ్చా. రేపే బయలుదేరాల - పెతి మనిసీ పలుగూ, పార, పల్లెకా ఎంట తెచ్చుకోవాల. అట్టా తెచ్చుకున్నోడినే ఆడ పనిలోకి ఒంగనిచ్చేది.'

దాంతో పరమేశు కాస్త తడబిడపడ్డాడు!

'రేపు చీకటితోటే బయలెల్లాల! సద్దికూడు మూట తెచ్చుకో ...' గోవిందని వెళ్ళిపోయేడు!

పరమేశుకు అయోమయమయింది. ఈ బ్రతుకును ముందుకు నెట్టుకెళ్ళటానికి అతని దగ్గరున్న ఆయుధం పలుగు - పార!

పరమేశు తలగోక్కున్నాడు. అటూ ఇటూ కాస్సేపు పిచ్చిగా చూసేడు. గోవిందు పోయిన వైపుకు చూసేడు.

ఒక నెల రోజుల పని ... రెండు నెలల గ్రాసం.

ఏ రైతువన్నా అడిగితే ... నెల రోజుల పాటు రైతుకి పలుగు పారతో పని లేకుండా ఎందుకు వుంటుంది?

చివరికి భద్రయ్యనే అడుగుదామనుకున్నాడు?

* * *

''ఈ పప్పులు నా దగ్గర సాగవ్! తాకట్టు కొచ్చిన వస్తువేదీ దాని తాలూకూ డబ్బు లేకుండా ఈ గడప దాటలేదు.'

'తవరలాగంటే ఎట్ట బాబూ! అది నా సేతికొత్తే గాని నాను పని సేసే యిది లేదు. నాను పని సేత్తే గాని, తవరి గోరికి డబ్బిచ్చే యిదిలేదు' పరమేశు అంతటితో ఆగిపోయేడు.

'డబ్బిస్తే గాని వస్తు వీయటానికి వీలులేదు. అందుకని డబ్బు తీసుకురా' భద్రయ్య కాస్త కోపంగానే అన్నాడు.

'డబ్బు నా కెట్టాగొస్తది' పరమేశు అడిగాడు.

'అది నాకేం తెలుసు.'

'తవరట్ట గనకండి. కాత్తి నాయం ఆలోసించండి. తవరి కియ్యాల్సిన ఆ డబ్బు కోసం నాను ఇల్లు పీక్కెళ్ళను ... నా పెళ్ళాం పిల్లలు ఈడనే వుంటారు. పని సేసుకొచ్చి నాను అడిగిన వడ్డీ యిచ్చేత్తాను. కనికరముంచండి భద్రయ్యగోరూ!' పరమేశు ప్రాధేయపడ్డాడు.

భద్రయ్య ఇలాంటి ఏడ్పులూ, మొత్తుకోళ్ళ విషయంలో చాలా భద్రంగానే వుంటాడు. ఒక నియమంగా వ్యవహరిస్తాడు. తను యథాప్రకారం వ్యవహరించే కఠినత్వంలో కనికరం అనే భావాన్ని చీమ కాలంత కూడా జొరనీయడు. అలా తను వంగి పోవటం మొదలిడితే తన వ్యాపారం క్రమంలో క్రుంగి పోతుందనేది ఆయన భయం.

'రేయ్ పరమేశూ! వ్యవహారం దగ్గరా, వ్యాపారం దగ్గరా మొహమోటం పనికిరాదు. నీకు పలుగు డబ్బు లీకుండా తిరిగి యిచ్చానని తెలిస్తే మరొకడు బయలు దేరతాడు. వాడూ ఇలాగే ఏవో కబుర్లు చెప్పి కడవో, బిందో యివ్వమంటాడు. కరిగిపోయి వాడికీ యిచ్చాననుకో... మొదలుకు మోసం జరిగిపోతుంది! అంచేత ఎలాగయినా తిప్పలు పడి డబ్బులు తీసుకురా. పలుగు పట్టుకుపో ...' గట్టిగా చెప్పి ఆయనలోనికి పోయేడు.

పరమేశుకేం చెయ్యాలో తోచలేదు. వెనుతిరిగి బజారులోకి వచ్చాడు. పది మందికీ చెప్పుకున్నాడు. ఎవ్వరూ భద్రయ్య విషయంలో తామేం చెయ్యలేమన్నారు. ఎవరైనా డబ్బులిస్తారేమోనని తిరిగాడు. ఎవరూ చోటు పెట్టలేదు. విసిగిపోయి నిరాశగా ఇంటికి చేరాడు.

చీకటితో పని ... పలుగూ, పల్లెక లేకపోతే పని సాగని మాట నిజమే ... గోవిందు ఒక రకమైన మనిషి. కూలి కొంత ఇరగ్గోస్తాడు. పరికరాలుంటే నిండు కూలి యిస్తాడు.

ఏం చెయ్యటానికీ పాలు పోవడం లేదు. మంచం మీద పడుకుని అలాగే కాస్సేపు శూన్యంలోకి చూస్తూ వుండిపోయేడు. చిరుగుల దుప్పటి - కుక్కి మంచం - కదులుతున్నప్పుడు క్రింద మరికొన్ని తాళ్ళు పెటపెటమని తెగిన చప్పుడు.

పరమేశు కిందేం పట్టటంలేదు. పలుగు, పారకావాలి, తనకు. ఎలా? ఎలా? భద్రయ్య ఇవ్వడు. కానీ భద్రయ్య యివ్వాలి! ఆలోచనతో తల వేడెక్కిపోతోంది.

భార్య పెట్టిన పచ్చడి మెతుకులు యాంత్రికంగా తిన్నాడు. మళ్ళీ అదే మంచం మీద పడిపోయేడు. కడుపులో మంట! గుండెల్లో మంట — నిద్ర రావడం లేదు. బయట దూరంగా అప్పుడప్పుడు మొరిగే కుక్కల అరుపులు వినిపిస్తున్నాయి. సగం చంద్రుడు కుంకి చీకట్లు కమ్ముకున్నాయి.

అర్థరాత్రి దాటింది. ఈ పాటికి ఐలారం చెరువు పనికి కూలీలు పయనమవుతుంటారనే ఆలోచన అతని మనసులోకి వచ్చింది. అర్థరాత్రి కునుకు కూడా అదృశ్యమయింది. పరమేశు ఇక పడుకొని వుండలేకపోయేడు. అతని మనసులోకి ఏదో ఆలోచన వచ్చింది. చెవులోంచి సగం కాలిన బీడీని తీసి నోట్లో పెట్టుకున్నాడు. అగ్గిపెట్టె కోసం వెదికాడు. పుల్లలు నిండుకున్నాయి. దీపం

YOUR WRITINGS TO TELUGU JYOTHI INVIGORATES OUR TELUGU CULTURE.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.RAO

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue. This month the subject is about snakes. Because they are so different from other creatures, snakes have always have been depicted as evil incarnate. Although very few snakes are poisonous and kill humans, snakes in general are one of nature's more useful creatures - a marvel of evolutionary engineering and a prodiginous destroyer of pests, like rats, insects etc and thus an ally of mankind !

1. What is the meaning of the word 'reptile' and what is 'ophiolotry' ?
2. When did snakes first evolve in the course of evolution ?
3. How do you differentiate between poisonous and non-poisonous snakes ?
4. Are there any temples for worshipping snakes exclusively, anywhere in the world, other than in India ?
5. Why are snakes called coldblooded ?
6. What do snakes eat ?
7. Do you find snakes in all continents ?
8. Why do snakes stare at us without blinking ?
9. Where do snakes have their organs of taste and smell ?
10. Where do snakes have their organs of hearing and sensing ?
11. Do all snakes bite, chew and swallow ?
12. How do snakes move from place to place ?
13. Name the biggest, longest, shortest and smallest snakes.
14. How do flying snakes fly ?
15. Do snakes hatch their eggs ?
16. Why do snakes shed their skin ?
17. Can you make a snake into a ball and roll it over ?
18. Can a dead poisonous snake kill a person ?
19. Which country in the world and which state in USA have the highest snake population, both poisonous and non-poisonous ?
20. Which snake killed Cleopatra ?

(ANSWERS : P35)

---

గుర్తుకు వచ్చింది. అదెప్పుడో ఆరిపోయింది. పరమేశు భార్య పెందలాడే దీపాన్ని కొండెక్కించి చీకటినిగుడిసె లోకి నింపుకుంటుంది. కిరోసిన్ తాము కొనలేని స్థితి ఆమెకు తెలుసు!

నోట్లో వున్న బీడీని తుపుక్కున వూశాడు.

* * *

'భద్రయ్య గోరూ' గట్టిగా బిగ్గరగా కేక.

'ఎవరు?' లోపల నుండే భద్రయ్య సమాధానం.

'నాను ... పరమేశుని ... తలుపు తీయండి!'

'—ఇప్పుడు మళ్ళీ ఎందుకొచ్చావురా?'

'తెచ్చాను'

'తెచ్చావా?' భద్రయ్య అని లోపలి నుండి బయటి వరండా లైటు వెలిగించాడు. కిటికీ గుండా పరమేశుని చూశాడు.

భద్రయ్యకు ఒక్కసారిగా భయం వేసింది. పరమేశు కళ్ళు ఎర్రగా వున్నాయి. భుజాన గొడ్డలి వుంది. పెద్ద గొడ్డలి. మనిషి ఏదో ఆవేశంలో వూగిపోతున్నాడు.

'ఏవిటేరా అది!' భద్రయ్య తడబడుతూ అడిగాడు.

'మరేటి లేదు - మరేదగా తలుపు తీయండి' పరమేశు బిగ్గరగా అన్నాడు.

'నేను తీను. ముందు బయటికెళ్ళు...'

భద్రయ్య మాటలు పూర్తి కాలేదు. ఆయన ఇంటి తలుపు మీద గొడ్డలి దెబ్బ ఫెటేమని పడిపోయింది. భద్రయ్య గుండె గుభేలు మంది. మరో దెబ్బ ... పేళ్ళు వేసే బరువైన గొడ్డలి బలమైన దెబ్బకు తలుపు రెండుగా విచ్చుకుంది.

పరమేశులోనికి జొరబడ్డాడు. భద్రయ్య అన్ని లైట్లూ వేసి అరుస్తున్నాడు. లోనికి జొరబడ్డ పరమేశుని చూసి మరింతగా కేకలు పెట్టాడు. ఆయన భార్య కూడా అదే పనిగా శోకాలు పెట్టడం మొదలెట్టింది.

'ఆగండెహె' పరమేశు ఇళ్ళు దద్దరిల్లేట్టు గర్జించాడు. ఆ కేకతో ఇద్దరూ అదిరిపోయేరు. ఒక్కసారి వాళ్ళ నోర్లు మూతలుపడ్డాయి. నోర్లు తెరుచుకున్న వందల తాకట్టు బిందెల్లోంచి ఆ మాట ప్రతిధ్వనించి, బయటికి వచ్చింది!

నాను మిమ్మల్ని సంపటానికి రాలేదు. నా పలుగూ, పార ఇటేయండి.'

'ఈకపోతే'

'అప్పుడుసంపి మరీ తీసుకెల్తాను'

భద్రయ్య భయపడి పోయేడు.

"నాను కట్టం సేసే ఆయుదమండది. సీరాముడికి బాణం లాంటిది. ఇట్ను మూరితికి సెక్రం లాంటిది. బీమయ్య సేతులో గదలాంటిది. నేనిన్న కతల్లో ఆరంతా ఆటితోనే బతికేరు. ఆరనుకుంది సాదించేరు. ఏదన్నా తాకట్టులో వుండొచ్చుగాని ఆయుదాన్నీ, ఆలోశన్నీ తాకట్టులో వుంచకూడదండీ! ఇప్పుడు తెలిసొచ్చినాది!

భద్రయ్య గోరూ...

పేదోడు ఈ గడ్డమీన బతకాలంటే ... ఎప్పుడూ సేతులో ఆయుద ముండాల! తొందరగా నా పలుగూ, పార ఈండి' పరమేశు ఆవేశంగా అన్నాడు!

భుజాన గొడ్డలితో పరమేశు భద్రయ్యకు పరశు రాముడులా కనిపించాడు. పరుశురాముడి పని జరక్క ముందే పలుగూ, పారా ఈటం మంచిదనుకున్నాడు.

వెంటనే అవి తీసుకొచ్చి పరమేశుకిచ్చాడు.

పరమేశు వాటిని తీసుకు వెళ్ళిపోయేడు.

తను ఊహించిన తాకట్టు ఆర్థిక శాస్త్రమంతా ... ఇలా ఒక నాటికి ఏదో ఒక ఆయుధం చేతిలో జావకారి పోయే ప్రమాదాన్ని గుర్తించి భద్రయ్య నీళ్ళుకారి పోయేడు.

'ఇది వదులుకుని వ్యవసాయం చెయ్యి నాన్నా' అన్న కొడుకు మాటలు జ్ఞప్తికి వచ్చాయి.

అప్పుడే తెల్లవారుతూంది! భద్రయ్య భయంగా ఊహించుకుంటూ, పగిలిన తలుపులకేసి వరండాలో కూర్చుని ఆవేదనగా చూస్తున్న సమయంలో ... ఐలారం వైపుగా, ఎర్రబడుతున్న తూర్పుకేసి పలుగు, పార భుజాన పెట్టుకుని, తట్ట నెత్తిమీద బోర్లించుకుని పరమేశు కదిలిపోతున్నాడు.

సూర్యుడు కొద్ది కొద్దిగా పైకి వస్తున్నాడు.



"లంచం తీసుకుని పట్టుబడి జాబు పోయిన తర్వాత అతడు ఏం చేస్తున్నాడు?"

"లంచం పుచ్చుకొన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే పుస్తకం వ్రాసి మంచి డబ్బు సంపాదిస్తున్నాడు."

JOIN OUR TFAS TEAM GET TELUGU JYOTHI - MEMBERSHIP FORM ON PAGE 32.

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

Century 21 — REALTOR — MLS

**ANN CAIAZZO REALTY, INC.**
1525 HIGHWAY 1 SOUTH
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

* Buying a home
* Selling a home
* Commercial and Investment Property
* Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
E HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412,1 Hanson Pl
BROOKLYN,N.Y.11243

(718) 622-4300

YOUR TAXES — ABOUT INHERITANCE TAXES — DAMA VENKAIAH*

The following article is selected from Personal Business, June 12, 1989 issue. The policy is called "Survivorship" or "Second-to-die" Insurance. This insurance is a sure way of saving estate taxes, which start at 18% and may go as high as 55%. This insurance is one of the well-recognized ways of reducing the state taxes and have cash when it is needed most.

Planning

# THIS POLICY TAKES THE STING OUT OF INHERITANCE TAXES

It sounds like an insurance agent's idea of a joke: a life policy that pays nothing when you die. Yet such policies are for real, and the insurance industry is heralding them as perhaps the best way yet for an affluent couple to help their children pay estate taxes some day. Called "survivorship" or "second-to-die" insurance, it's a form of whole-life policy that pays off only after both you and your spouse have died.

The push on survivorship insurance is the industry's somewhat belated response to the 1981 tax reform measure that exempts a surviving spouse from paying any inheritance tax. The government is content to wait for its cut until the second spouse dies, when the full estate goes to the heirs. Then its tax bite can be huge. While credits make the first $600,000 exempt, above that the rate starts at 18% and swiftly increases to 55% for anything more than $3 million.

**LOW PREMIUMS.** But if a couple buys a survivorship policy in the children's name, the proceeds are exempt from both estate and income taxes. So, a policy geared to the estimated size of your estate taxes, suggests Robin Welch, senior vice-president at New York Life, can provide your heirs with cash to cover the taxes after you're both gone.

Such insurance can also be written for two partners in a business, for example, with their children as beneficiaries. When the second partner dies, the money can defray the cost of inheritance taxes—without starving the business.

Since an insurer has to set reserves aside for only one death-benefit payment, rather than for two separate ones, the premium cost is low. It's roughly 50% or 60% of what two people would pay to purchase the same amount of individual whole-life coverage.

Yes, it's possible that the two insured people might die together in, say, a car or plane crash. But insurers know the odds are against it. Says Welch: "If the probability is 1 in 100 that one party will die at a certain age, the probability that both will die at the same time is 1 in 10,000." Taking age disparities into account, premiums are set according to the couple's "joint equal age," with allowances made for such factors as pairing smokers and nonsmokers.

One couple, aged 67 and 68, recently bought a $10 million survivorship policy for $200,000 a year, says Edward Graves, American College associate professor of insurance. In contrast, a 68-year-old male smoker would pay about $150,000 to buy $10 million worth of one-year term insurance just for himself. At New York Life, which introduced a survivorship program in March, the first sale was an $18 million policy. Its cost, "about $300,000" annually, says Welch, "isn't much when you figure the expenditure preserves one-half of an estate worth $37 million or so."



To lower premiums, policies sold by Northwestern Mutual Life and New England Mutual Life, among others, let buyers include some inexpensive decreasing term insurance with the higher-priced whole-life coverage in the initial years; later, the whole-life dividends help pay the premiums and boost the death benefit.

When real estate or a family-owned business is part of the inheritance package, having immediate cash available from a survivorship policy can be particularly valuable. "Otherwise, in some instances, the business might have to be liquidated or property sold to pay the taxes," says Graves. "Or take a case where two sons inherit the business and split on keeping it going. One could use his half of the insurance proceeds to buy out the other's interest in the company." *Don Dunn*



* Tax, Insurance & Pension Consultant

# ONE·STOP·TRAVEL

**Travel is more than tickets—and we're more than an average agency—we're full service!**

- Business travel
- Complete vacation planning
- Cruise Specialists
- Club Med Experts
- Gift Cheques
- 1400 Offices* worldwide for your convenience and assurance
- American Express® Travelers Cheques

WORLDWIDE CUSTOMER CARE

AMERICAN EXPRESS Travel Service

* Offices of American Express Travel Related Services Company, Inc., its affiliates and representatives.

*Shanthi Travel, Inc.*


194 DIAMOND BRIDGE AVE., POST OFFICE BOX 446,
HAWTHORNE, NEW JERSEY 07507
(201) 423-4444

Member ASTA American Society of Travel Agents

AMERICAN EXPRESS Travel Agency Representative

# గళ్ళ నుడికట్టు -17

(బంగారు సరోజిని, EAST HILLS, NEW YORK)



ఆధారములు:

**అడ్డము**

1. సృష్టి, స్థితి, లయ కర్త
6. పత్రము
7. దీపములు
9. యుగము
10. దేశము, కొమ్ములోయించండి.
11. వారణాశి (సకారంతో)
14. కానుకలు స్వీకరించు దేవృతు
17. సమయంలో సున్నలేక తిరగబడింది.
19. బరువైనది.
20. ముత్యాలు
21. చివర కొమ్ములేదు, పరుండునది.
23. గుర్రము
25. బ్రహ్మ మానసపుత్రుడు
28 అన్నమయ్య కృతిలో ప్రథమ పాదం, నారద జనకము
30. వెల లేని రాళ్ళు
31 వినిపించి
32. ఆకాశం
33. యుద్ధం కలగా పులగం
36. తిరగబడిన ఇండియా నాణెం.
37. సువాసనగల కొమ్ములు
39. మహలక్ష్మి
41. కలగా పులగమైన నిషధ దేశాధిపతి
43. తిరగబడ్డ పనివాడు
44. ఒక పండు
47. పొట్టు మధ్య ఉండేది
48. పరిణయం - కలగా పులగం
49. మనకు లభ్యము కానిదిలాగంటారు
53. భోగిపళ్ళలో మొదటి రెండక్షరములు
55. సువాసనగలది, 57 అడ్డముతో చేర్చి పూలల్లో కట్టుతారు
56. ఆరాటము
58. శ్రీరంగ భక్తుడు, దేవదేవి (ప్రి)యుడు
61. సైన్యము, గుంపు
63. కంటకం తిరుమారియుండి.
64. నక్షత్రం
66. ఇనుము, కర్షణం కలుస్తే వచ్చే ఖనిజం.
67. బొమ్మ
68. రాక్షసపైకి ఎటునుండి ఎటు.

**నిలువు**

2. దిక్కు
3. స్వర్గము
4. కౌసల్యానందనుడు
5. స్త్రీ రత్నములు (క్రింది నుండి పైకి
6. ఆవర్త పెట్టెలు
7. శైవ సంబంధమైన మనస్సు
8. తిరగబడ్డ పాదము
10. వగ
12. కాపిరాగంలో త్యాగరాజ కృతిలో ఒక పాదం
13. "అలస్యమెందుకుర" - త్యాగరాజ కృతి
15. కొంటెబొమ్మల కవయిత్రి, గాంధీ క్రిందనుంచి పైకి
16. నవరత్నాల్లో ఒకటి
18. కష్టమైన పని
21. ప్రయాణము
22. తెరువులో మొదటి లేదు
24. రక్తనాళం, కలగా పులగమయింది.
26. శైదు, క్రిందనుండి పైకి
27.
28. పాముల జాతి
29. రకరకాల రాగములతో పాట, దండ కాండెం ఎటూ యిటూ అయింది
34. లక్ష్మి, మరోపేరు
35. పండుగ, నిశ్వాసము
36. గంధం, అరగదీయు పరికరం,
38. భక్తుడు కోరేది
40. మంచు వర్షకు వాడేది, క్రింద నుండి పైకి.
42. దండ
45. పాముతల పై మాణిక్యాలు.
46. రఘువంశ చక్రవర్తి, సముద్రుడు.
50. క్రొత్త
52. సామంత రాజుల మొదటి కాంచెం లోపమయింది.
54. పదవ, క్రిందనుండి పై
57. నోటిలో ఉండేది
59. పారునది
60. రాజులకు రాజు, దుర్యోధనుడు
62. చిన్న జంతువు, చెట్టుపై తిరుగుతుంది తిరగబడింది కూడా.
65. సూర్యుడు.

(జవాబులు 25 వ పేజీలో)

---

**What is soft???**

What is soft?
Soft is a baby's skin
A rabbit's fur
And that of a cur
A cotton Ball
A fuzzy sticker on the wall
A flower petal
But soft is not a metal
A rose bud
A soap sud
Soft can be a color too
It is spun silk
The color of milk
Soft is whipped cream
The light of a Sun beam
Soft is a dreamy feeling !!!!

Lakshmi R. Vadlamdui (12 yrs)
West Bloomfield, Michigan.

I A T A

**With Best Compliments From**

*"For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

# SKYLINE INTERNATIONAL TRAVEL CORP.

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
*Mr. VIVIAN*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT


MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

తెలుగు కళా సమితి సభ్యులు కండి. తెలుగు జ్యోతి ని మా యింట వెలిగించండి

# మదరమ్మ



—డాక్టర్ యశస్వి

ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే "సుబ్బయ్య గారి అనాధ శరణాలయం" ఆరోజు కొంచెం కలవరపడుతోంది. దానిక్కారణం - అనాధ శరణాలయానికి "అమ్మ"లాంటి "మదరమ్మ"కు సుస్తీ చేయడమే!

ఏ అమ్మ పేరు చెప్తే శరీరం పులకిస్తుందో, ఏ అమ్మ పేరు చెప్తే ప్రేమ అవధులు దాటుతుందో ఆ అమ్మకి ఆరోగ్యం బాగాలేదని తెల్సి, ఆ శరణాలయం లోని నూట యాభై మంది పిల్లలు రాత్రి నుంచి పచ్చి మంచి నీళ్ళు కూడా ముట్టలేదు.

శరణాలయం మొదలు పెట్టినపుడు "మదర్"గా పరిచయమైన సుందరమ్మ ఇపుడు వృద్ధాప్యపు నీడలో "మదరమ్మ" అయింది. సుబ్బయ్య గారిఆస్తిని, భవంతినీ ఒక కొలిక్కి తెచ్చి కొద్ది రోజుల్లోనే ఉత్తమ శరణాలయంగా మార్చడానిక్కి అహర్నిశలు కృషి చేసింది సుందరమ్మ.

ఆ కృషి, నిస్వార్ధ సేవ ఫలితమే నేడు మదరమ్మ పొందుతున్న ప్రేమ. తను కనలేదు! తను పాలిచ్చి పెంచలేదు. మరి ఎక్కడి నుంచి వచ్చిందీ ప్రేమ ఈ పిల్లలకు! తను కని పెంచిన పిల్లలకు తన మీద ప్రేమ ఎందుకు లేనట్లు? మదరమ్మ ఆలోచనలు గతంలోకి జారుకున్నాయి.

సుందరమ్మకు ముచ్చటగా ఒక కొడుకు, ఒక కూతురు వున్నారు. కూతురు అల్లుడి ఉద్యోగ రీత్యా ఢిల్లీలో ఉంటుంది. కూతురు పెళ్ళి చేసిన కొన్ని రోజులకు సుందరమ్మ భర్త చనిపోయారు. కొడుకు లాయరు. చదువు అవ్వగానే, డిగ్రీ పాసైన అమ్మాయిని కోడలిగా తెచ్చుకొన్నది సుందరమ్మ. తను తెచ్చుకొన్నది కోడలిని కాదు "కష్టాల్ని" అని తర్వాత సుందరమ్మకు తెల్సింది. కోడలు, కొడుకు లేనప్పుడు ఏదో ఒకటి తిడుతూనే వుండేది. కొడుక్కి చెప్పినా పెళ్ళాన్ని వెనకేసుకొచ్చి తననే తిట్టేవాడు.

తను ఇంట్లోంచి బయటికొచ్చిన రోజు తల్చుకొని కళ్ళ నీళ్ళు తుడుచుకొంది మదరమ్మ.

ఆ రోజు కొడుకొచ్చి "అమ్మా! కోడలు పిల్ల సబ్బు పెట్టి స్నానం చెయ్యడానికి సిగ్గు లేదా? నువ్వు యూస్ చేసిన సోప్ అది వాడితే, దాని ఫేస్ కూడా నీ ఫేస్ లాగానే ముడతలు పడి పోవాలనేగా అలా చేసావు?" ఇంకా రెచ్చిపోయి ఏవేవో అనేశాడు. కోడలు కూడా విపరీతంగా పేలింది.

ఆరాత్రే తను, తన తండ్రి పాత స్నేహితుడని సుబ్బయ్యగారింటికెళ్ళడం, సుబ్బయ్య చనిపోయిన తర్వాత, అతని వీలునామా చూచి, తను "అనాధ శరణాలయం" నడపడానికి ముందుకు రావడం అంతా దేవుడు చూపించిన త్రోవగా నమ్మింది సుందరమ్మ.

"మదరమ్మ"కు ఆయాసం ఎక్కువవుతుంది. ఒక్కసారి భవంతి అంతా కలియచూసింది. ఎటు చూచినా తన పిల్లలే! మదరమ్మ శిక్షణలో పిల్లలు స్వశక్తి పైన ఆధారపడటం నేర్చుకొంటారు. భావితరానికి పటిష్టమైన పునాదులు వేసింది మదరమ్మ. అప్పుడప్పుడూ శరణాలయంలో చదువుకొన్ని, బాగా వృద్ధిలోకి వచ్చిన విద్యార్థులు మదరమ్మ దగ్గరకు వచ్చి, ప్రేమతో కష్ట సుఖాలు తెల్సుకొని, అనాధలకు చేతనైన సహాయము చేసి వెళ్తూ వుంటారు.

మదరమ్మకు కళ్ళు మూతలు పడిపోతున్నాయి. తనకు తెల్సిపోతోంది యమభటులు పిలుస్తున్నట్లు. ఎలా ఈ అనాధ శరణాలయాన్ని వదలి వెళ్ళేటట్లు? ఇంత మందిని అనాధల్ని చేసి వెళ్ళిపోవడమేనా? ఇవే ఆలోచనలు మదరమ్మ మెదడు నిండా.

అంతలో మదరమ్మ చుట్టూ వున్న పిల్లలు తప్పుకొనగా "అరుణ" ఆదుర్దాగా వచ్చి "అమ్మా! నీకు బాగా లేకపోతే నాకు కబురు చెయ్యొచ్చుగా" అంటూ భోరున ఏడ్చింది. అప్పటి దాకా ఉన్న పరిస్థితి అదుపు తప్పింది. అందరూ ఏడవటం మొదలు పెట్టారు.

"అరుణ" అనాధ శరణాలయం పాత విద్యార్థిని. ఇపుడు మెడిసిన్ చదువుతోంది. నాల్రోజులు శలవులొస్తే మదరమ్మని చూచి పోదామని వచ్చింది. మదరమ్మ చివరి ఘడియలలో ఉందని తెల్సుకుంది అరుణ.

మదరమ్మకి అరుణని చూడగానే సుమారు 20 ఏళ్ళ (ఇరవయ్యేళ్ళ) క్రితం జరిగిన గతం గుర్తు కొచ్చింది. అరుణ పుట్టిన కొన్ని గంటల లోనే అరుణ అమ్మమ్మ అరుణని అనాధ శరణాలయానికి ఇచ్చేసింది.

ఆరోజు మదరమ్మకు బాగా గుర్తు. మిట్టమధ్యాహ్నం ఒక ముసలి ఆవిడ వచ్చి "ఈ ముదరష్టపు పిల్ల మా అమ్మాయికి పుట్టింది. మా అమ్మాయికి ఇప్పటికే ఒక పాప, బాబు ఉన్నారు. కుటుంబ నియంత్రణ పద్ధతులు సరిగా పాటించక పోవడం వలన ఈ ఆడ శని పుట్టింది. ఏదో మొగ పిల్లాడు పుడతాడు అని ఆశపడితే మైనస్ పుట్టింది." ఇం కొంచెం గొంతు తగ్గించి "ఎవరితో చెప్పకండి ఈ పాప లాయరు విశ్వనాధం గారి అమ్మాయి" అని రహస్యంగా చెప్పి వేగంగా వెళ్ళిపోయింది.

మదరమ్మ కాళ్ళ క్రింద భూమి కంపించినట్లయ్యింది. లాయరు విశ్వనాధ్ తన కన్న కొడుకు. చివరికి పిల్లల్ని అనాధ శరణాలయానికి అంటగట్టే స్థితికి దిగజారేడు. దేవుడు మనవరాల్ని పెంచుకొమ్మని పంపినప్పుడు ఏ నానమ్మ కాదనగల్గుతుంది? అరుణని తన మనవరాలని ఎవరికి చెప్పకుండా అపురూపంగా పెంచింది. ఆఖరుకి అరుణకు కూడా ఆ విషయము చెప్పలేదు.

అందరూ చూస్తూ ఉండగానే మదరమ్మ తల ప్రక్కకు వాలిపోయింది. అందరూ పెద్దపెట్టున ఏడ్వనారంభించారు. ఆ ప్రాంతమంతా ఒక్క నిముషములో ఏడుపులతో ప్రతిధ్వనించింది.


మదరమ్మ అందరినీ వదిలేసి "అనాధ"గా వెళ్ళిపోయింది. మదరమ్మ లేని అనాధ శరణాలయం "అనాధ" అయిపోయింది. మదరమ్మ అంత్యక్రియలు శరణాలయం పెద్దలు అతి శ్రద్ధతో జరిపించారు. మదరమ్మ కొంగుకి కట్టి ఉన్న తాళం చెవితో, ఆమె ట్రంకు పెట్టెని తెరచిన అరుణకు ఒక డైరీ కనబడింది.

డైరీ చదివిన అరుణకు తన పుట్టుకకు కారకులెవరో అర్ధమయిపోయింది. ఎందుకు మదరమ్మ తన జన్మ రహస్యాన్ని "రహస్యంగా" ఉంచిందో అర్థమయ్యింది. కుటుంబ నియంత్రణ పద్ధతులు "ఫెయిల్" అవ్వటం వలన పుట్టిన పిల్లని వదిలివేసిన తల్లిదండ్రుల దగ్గరకు రేపొకవేళ వెళ్ళినా నువ్వు మా పిల్లవు కాదు అని పొమ్మన వచ్చు. లేక, తమ పిల్లేనని నమ్మినా, పొరపాటున వాళ్ళ "మూడ్" బాగా లేనప్పుడు తుమ్మినా, దగ్గినా మళ్ళీ ఇంట్లోంచి తరిమివేయవచ్చు.

ఎంత లోతుగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకొందో మాతృమూర్తి - మదరమ్మ. అరుణ కళ్ళు చెమర్చాయి. కాస్సేపటికి కన్నీళ్ళు కట్టలు త్రెంచుకొని ప్రవహించాయి. కన్నతల్లి బ్రతికి వున్నా చూడ మనస్కరించలేదు. పెంచిన తల్లి పరలోకానికి చేరినను, చూడాలనే తాపత్రయము ఎంత చిత్రం - ప్రేమ బంధం. అప్పటికప్పుడే ఒక కఠోర నిర్ణయానికొచ్చింది అరుణ.

పెళ్ళి - మొగుడు - పిల్లలు - మనస్పర్థలు - నో! కొన్ని సంవత్సరాల తర్వాత...

డాక్టరు అరుణ బ్రహ్మచారిణిగా ఉండిపోయింది. అనారోగ్యంతో బాధ పడుతున్నా పేదలకు వైద్య సహాయం చేస్తోంది. అనాధ శరణాలయాన్ని ఆధునికంగా మార్చి తన జీవితాన్ని అనాధలకు, పేదలకు అంకితం చేసింది - అరుణమ్మ - మరో మదరమ్మ. ★



బస్ స్టాండులో నిల్చున్న సుబ్బారావ్ వద్దకు అప్పారావు హడావిడిగా వచ్చి, "పది రూపాయిల చిల్లరుంటే యిస్తావూ?' అని కోరాడు.

సుబ్బారావ్ రెండు అయిదురూపాయల నోట్లు యిచ్చి, పది రూపాయిల కాగితం అడిగాడు.

రెండు అయిదులూ జేబులో పెట్టుకు, 'అప్పుగా తీసుకున్నానోయ్' అంటూ వెళ్ళిపోయాడు అప్పారావ్.

—ఐ కరుణ, మద్రాసు-17

ఒక ఓడలో ప్రయాణిస్తున్న అందమైన స్త్రీ తన డైరీలో యిలా వ్రాసుకుంది:

ఆది: ఆవేళ కెప్టెన్ పరిచయమయ్యాడు.

సోమ: ఇవేళ టీకి రమ్మని తన కేబిన్ లోకి పిలిచాడు కెప్టెన్.

మంగళ: ఇవేళ డిన్నర్‌కి ఆహ్వానించాడు కెప్టెన్.

బుధ: ఇవేళ తనతో డాన్స్ చేయమన్నాడు కెప్టెన్.

గురు: ఇవేళ స్విమ్మింగ్ పూల్‌లో నాతో జలకాలాడాడు కెప్టెన్.

శుక్ర: ....తన ముద్దు తీర్చకపోతే ఓడని సముద్రంలో ముంచేస్తానన్నాడు కెప్టెన్.

శని : ఓడలోని ఎనిమిదివందల మంది ప్రాణాలను కాపాడాను.



# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

- *Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

# *The Fastest Way For Your Savings To Grow...*

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

"ఏమండీ! నా పాపను నాకు దూరం చేసి నా గుండెల్లో ఆరని మంటలు రగిలించకండి. పాపను విడిచి ఒక్క క్షణం కూడా బ్రతకలేను. నవమాసాలు మోసి కనిపెంచిన పాపను నా నుండి నిర్దాక్షిణ్యంగా తీసి కెళ్ళడానికి మీకు మనసెలా ఒప్పింది? కన్న తల్లి కడుపు కోతను అర్థం చేసుకోండి. నాకు ఆస్తీ, అంతస్తు ఏమీ అక్కర లేదు. అవన్నీ మీకే యిచ్చేస్తాను. నా పాపను మాత్రం నాకు వదిలి వెళ్ళండి" అనూష కన్నీళ్ళతో భర్త పాదాలపైపడి బ్రతిమాలుతున్నది.

"కట్!" చెప్పాడు దర్శకుడు. అనూష దగ్గరకు వెళ్ళి అభినందిస్తూ "కంగ్రాట్యులేషన్స్!, మిస్ అనూషా! అత్యంత సహజంగా, అద్భుతంగా నటించి ఫస్ట్ టేక్‌లోనే షాట్ ఓ.కే. చేశారు. రియల్లీ యు ఆర్ ఎ జీనియస్. గ్లిజరిన్ అవసరం లేకుండానే మీ కళ్ళల్లో కన్నీళ్ళు రావడం చూస్తుంటే పాత్రలో మీరెంత డీప్‌గా యిన్‌వాల్వ్ అవుతారో ఆశ్చర్యంగా వుంది. కీపిట్ అప్" అన్నాడు.

అనూష సగర్వంగా నవ్వింది. రచయిత, నిర్మాత ఒక్కొక్కరే వచ్చి తల్లి పాత్రలో ఆమె నటనను అభినందించారు. షాట్ పూర్తికాగానే కారెక్కి వెళ్ళిపోయింది అనూష.

* * *

"మళ్ళీ ఎందుకొచ్చావు? మొన్ననేగా రెండు వేలు తీసికెళ్ళావు? పైగా వీడిని ఎందుకు వెంట బెట్టుకొచ్చావు?" కోపంగా అడిగింది అనూష. ఆమె ఎదురుగా నిల్చుని వున్న వ్యక్తి భయంగా చేతులు కట్టుకుని వున్నాడు. దూరంగా ఆరేళ్ళ కుర్రవాడు నిలుచుని బిక్కు బిక్కుమంటూ యిద్దరినీ మార్చి మార్చి చూస్తున్నాడు.

"వీడు అమ్మ కావాలి అని ఒకటే గొడవ చేస్తున్నాడు .చూపించి వెంటనే తీసికెళదామని వచ్చాను. పోనీ వీడిని నీ దగ్గరే వుంచుకో కూడదూ!" సంశయిస్తూ అడిగాడు ఆ వ్యక్తి. ఆ మాటలకు అనూష కళ్ళు కోపంతో ఎరుపెక్కాయి.

"నువ్వు నా భర్తవనీ, వీడు నా కొడుకని నేను ఆ వూళ్ళోనే మర్చిపోయి వచ్చాను. ఇప్పుడిక్కడున్నది ఆ నాటి అనసూయ కాదు. అనూష. మిస్ అనూష. ఈ రహస్యం ఎక్కడన్నా పొక్కిందా నీ ప్రాణాలు తీయించడానికి కూడా వెనుకాడను. వెళ్ళు. ఈ వెయ్యి రూపాయిలు తీసుకూని వీడిని వెంట బెట్టుకొని వెళ్ళిపో" అన్నది. ఏదో చెప్ప బోయాడు ఆ వ్యక్తి.

# బొమ్మా బొరుసు

-ఇ.టి. రామారావు





"వెళ్ళిపో! యింకేమీ మాట్లాడకు. నాకు పెళ్ళయిందని, ఒక కొడుకు కూడా వున్నాడని యీ ఫీల్డులో తెలిస్తే ఇప్పుడిప్పుడే పెరుగుతున్న నా మార్కెట్టు, గ్లామర్ ఒక్క దెబ్బతో పడిపోతాయి. అలాంటి స్థితిని నేను వూహించలేను, భరించలేను" అన్నది పైకి లేస్తూ అనూష.

"ఈ రాత్రికి వుండి వుదయాన్నే వెళ్ళిపోతాం!" అన్నాడావ్యక్తి. "వీల్లేదు. హిందీ నిర్మాత ఒకతను వస్తానన్నాడు కాల్ షీటు విషయం మాట్లాడటానికి. మిమ్మల్నిక్కడ చూస్తే బాగుండదు. రైల్వేస్టేషన్‌లో వుండి రైలెక్కి వెళ్ళిపోండి" అన్నది లోనికి నడుస్తూ.

ఆ వ్యక్తి పసివాడిని దగ్గరగా తీసుకొని భారంగా బయటికి నడిచాడు.

తల్లి కనిపిస్తుందేమోనని వెనక్కి తిరిగి తిరిగి యింట్లోకి చూస్తున్నాడు ఆ కుర్రవాడు. ●

## లూప్ హోల్

మీరిలా రోజూ త్రాగి వస్తే రేపటి నుంచి వూరుకునేది లేదు హెచ్చరించింది పార్వతి భర్తని.

అంతే మర్నాడు నుంచి ఏకంగా ఇంటికే తెచ్చుకునే త్రాగడం మొదలెట్టాడా భర్త ఆమె ఆజ్ఞను శిరసావహించి.

— చెన్నాప్రగడ, విజయవాడ.

## నిచ్చెన

"ఆఫీసు గదిలో నిచ్చెన పెట్టుకున్నావెందుకు?"

"జీవితంలో తాను ఎన్ని మెట్లు ఎక్కాడో, ఇంకెన్ని మెట్లు మిగిలాయో చూసుకోడానికి."

— చిట్టిబాబు, కొత్తగూడెం కాలరీస్

# దొంగ

"ఈసారి దెబ్బలతోనే వదుల్తున్నా. ఇంకోసారి పాకెట్ కొట్టినట్టు తెలిసిందో ప్రాణాలతో వదలను. గెట్ అవుట్" అరిచాడు ఎస్.ఐ. ఓ సెల్యూట్ పడేసి బయటికి నడిచా. పోలీసు స్టేషన్ నుంచి బయటికి రాగానే ఎదురుగా వున్న పాన్‌షాప్‌లో టోనీకి బదులు జానీ కనిపించాడు.

"టోనీగాడేడి" అడిగాను జానీని.

"వాడ్ని నిన్న సినిమా హాల్ దగ్గర బ్లాక్‌లో టికెట్లు అమ్ముతుంటే పట్టుకొన్నారు".

"జానీ, నిన్నట్నుండి తిండి లేదు. ఏదైన హోటల్ కెళ్దాం పద" అన్నాన్నేను. హోటల్ తిండి పొట్టలో పడేసరికి మళ్ళీ ప్రాణాలొచ్చాయి. ఆరు నెలలు తిని సంపాదించిన బలాన్ని అరగంటలో పీల్చారు పోలీస్ నా కొడుకులు లాకప్‌లో. రూమ్‌లో బెడ్‌మీదొరిగాక అడిగా జానీని "ఆ ముసలి నాకొడుకున్నాడా?"

"వాడికేం? ఏం జరగనట్టున్నాడు!" నిర్లక్ష్యంగా అన్నాడు జాని.

వాడికేం జరగనట్టున్నా, మొన్న, నిన్న జరిగింది నేనీ జన్మలో మరవను. ముప్పైవేల రూపాయిలు... ప్రయాణికులు... పోలీసులు... లాకప్... రాత్రి తాగొచ్చి కొట్టిన కానిస్టేబుల్స్...

"అసలేం జరిగింది దాదా" జానీ అడిగాడు.

"నీకు తెలుసుగదా జానీ– భార్గవ ఎరువుల డిపోలో పనిచేసే ముసలోడు! వాడు ఏడాది క్రితం పెళ్ళికాని ముగ్గురు కూతుళ్ళతో నా ఏరియాలో దిగాడు. వాడు, ఆ షాప్ సేల్ రోజు 20, 30 వేలు బాంక్‌లో జమ చేయడానికి 40 నంబరు బస్సులో వెళతారు. చాలా జాగ్రత్త మనిషి. వాడి దగ్గర్నుండి కాష్ కొట్టెయ్యడం కష్టం అయింది. అందుకని వాడ్ని ఇంట్లోనే కలిసి బెదిరిద్దాం అని నేను, టోని వెళ్లి ఓ అరగంట చర్చజరిపి కొట్టేసిన డబ్బులో 50% షేర్‌కి వొప్పించాం. మా ఒప్పందం ప్రకారం కాష్ అంతా వాడి జేబులో ఉంటుంది. బస్సెక్కిన కొద్ది సేపట్లో వాడి డబ్బు కొట్టేస్తాను. వాడికి తెలిసినా, నేను బస్సుదూకిన తర్వాత వాడు డబ్బు కొట్టేసారని అరవాలి. కాని వాడు నిన్న నేను బస్సు దిగకముందే భయంతో అరిచాడు. ప్రయాణికులు పట్టుకొని పోలీసులకప్పజెప్పారు. టోని ప్రయాణికుల్లో ఒకడిలాగా ఉండిపోయాడు. ఆ డబ్బుని బాంక్‌లోను, నన్ను లాకప్‌లోను వేసారు. ఆసాయంత్రం ఎస్.ఐ.గాడొచ్చి వాడి బూటు కాలుతో దొరికినచోటల్లా తన్ని, ఆర్డర్ ఇచ్చేసి వెళ్ళాడు. ఆ పోలీస్ ముండా కొడుకులు నా జేబులోని డబ్బుతోనే తాగొచ్చి రాత్రి రెండు గంటలకు లేపి వారి మత్తు దిగేదాకా కొట్టారు. ఈ సాయంత్రం ఎస్.ఐ. వస్తే బ్రతిమిలాడినందుకు వాడు నా తల్లిని, పెళ్లాన్ని వాడికిష్టమైన భాషలో తిట్టి వొదిలేసాడు."

నా కళ్ళలో తీవ్రంగా నీళ్ళు తిరగడం జాని కంట పడింది.

"ఇప్పుడేం చేద్దామని దాదా!" అన్నాడు జాని.

"జానీ... రేపు ఆ ముండాకొడుకుల్ని చంపైనా సరే

## ఓ క్షణం

నీకూ నాకూ మధ్య
నిలువెత్తు నిశ్శబ్దం
పెదవి కదిలితే
పొగమంచు చెదిరినట్లు—
ప్రేమ—,
కాకుంటే,
మాటలు మౌన రూపం దాల్చినట్లు—
భ్రమ—,
హృదయాల సముద్ర గర్భాల్లో
పరుగెడుతున్న,
అలజడుల, అహంకారాల, అవమానాల
అల్లరుల జలాంతర్గాములెన్నో?—,
పట్టుబడితే యుద్ధం—,
లేకుంటే,
జలసమాధిలో నిశ్శబ్దం
నీకూ నాకూ మధ్య
గాలి కదిలినా
ఉలికిపడే ఉద్వేగం
రాలిపడే ఒక్క అశ్రుకణం కోసం
వేచి చూస్తున్న క్షణం—

—ఇంద్రగంటి జానకీబాల

## వీరుడు
(ఆఫ్రికా వీరగీతం)

ఆ యుద్ధ భూమిలో
నా చేతికిచ్చారో కపాలం
ముఖం కడుక్కోడానికి.
చర్మం వలిచి ఇచ్చారు
దేహం కప్పుకోవడానికి.
ఒక గొప్ప నాలుకను బహూకరించారు
మాట్లాడుకొమ్మని.
ధైర్యం గల మగాళ్ళు
తెచ్చి ఇచ్చారు వేడి నెత్తురు
ముఖం కడుక్కోమని.
పొడుగాటి తోకను తెచ్చి
చీపురుగా ఉపయోగించమన్నారు.
అదీ యుద్ధమంటే
ఓడితేనేం గెలిస్తేనేం.

డాక్టర్ ఆర్వీయస్.సుందరం

Answer to Question of the month: (Jun'89)

Q: Slot machines in USA use different fruits, leaves, objects, animals etc. as symbols in their operations except one fruit. Which one is that?

A: Lemons (Not limes)

QUESITON OF THE MONTH —— K.V. RAO.

Q: Which countries' monarchs of Europe are women, at present? (For Example: Britain

**************************************

Answer in next month's issue

# యోగమాయ

..ప్రయాగ రామకృష్ణ...

అమ్మ ఏడుపు బిడ్డ విన్నాడు.

దేవకి భయం లీలా కృష్ణుడు పసి కట్టాడు.

శిశువుగా వున్న శ్రీమన్నారాయణుడు దేవకీ వసుదేవుల ముందు నిజరూపంలో ప్రత్యక్షమయ్యాడు. నీల మేఘం వంటి శరీరకాంతితోను, విశాల నేత్రాలతోను, కౌస్తుభ మణితోను, శంఖ చక్ర గదలతోను, నాలుగు చేతులతోను, సువిశాల వక్షస్థలంతోను, మణిమయ రత్న హారాలతోను, కిరీట కుండలాలతోను వెలిగిపోతూ దర్శనమిచ్చాడు. ఆ పురాణ పురుషుని చూచి దేవకీ వసుదేవులు అమితానందం పొందారు.

ఆదివిష్ణువు వాళ్ళకు అభయమిస్తూ ''ఇప్పుడు మీరు కంసుణ్ణి గురించిగాని, అతని అనుచరులను గురించి గాని భయపడవలసిన పని లేదు. ప్రస్తుతం ప్రపంచమంతా యోగమాయా ప్రభావంలో వుంది. మరి కొంచెం సేపట్లో 'యోగమాయ' వ్రేపల్లెలో నందుని భార్య యశోదకు కుమార్తెగా పుట్టబోతోంది. నేను నా నిజ రూపాన్ని ఉపసంహరించుకున్న వెంటనే నన్ను నందుని ఇంటికి చేర్చి అక్కడ పుట్టిన యోగమాయను ఇక్కడకు తీసుకురండి. అది అసాధ్యమని భయపడకండి. అంతా సవ్యంగానే జరుగుతుంది'' అని చెప్పి దేవకీ వసుదేవులు చూస్తుండగానే మళ్ళీ పసిపిల్లవాడుగా మారిపోయాడు. అప్పుడే పుట్టిన పసిపాపడుగా ప్రవర్తించాడు. అంతవరకు వసుదేవుని బంధించి వున్న ఇనుప గొలుసులు పుటుక్కున తెగి పోయాయి. వసుదేవుడు ఆశ్చర్యపోయాడు. వెంటనే శ్రీహరి ఆజ్ఞ ప్రకారం పసివాణ్ణి చేతుల్లోకి తీసుకుని మెల్లిగా ద్వారబంధం వైపు నడిచాడు. తలుపులు వాటంతట అవే తెరుచుకున్నాయి. కావలి వాళ్ళు గాఢ నిద్రలో వున్నారు. అదంతా విష్ణుమాయ అని వసుదేవుడు గ్రహించాడు. ఇంతలో వర్షం ప్రారంభమైంది. పసివాడు తడుస్తాడని వసుదేవుడు భయపడ్డాడు. కాని ఆదిశేషుడు పడగలు విప్పి ఆ పసివాణ్ణి కప్పి తన పక్కనే రాసాగాడు. అంతే! మంత్రముగ్ధుడి





సాగిపోయాడు వసుదేవుడు. వెళ్ళి వెళ్ళి యమునా నదిని సమీపించాడు. శ్రీహరి శిశురూపంలో తనను సమీపించాడని యమున తెలుసుకుని సంతోషంతో పరవశించింది. వెంటనే రెండుగా చీలి వసుదేవుడికి దారి ఇచ్చింది.

వసుదేవుడు నల్లనయ్యతో నందగోకులం చేరుకున్నాడు. సరాసరి నందుడి ఇంటికి వెళ్ళాడు. అందరూ నిద్రలో వున్నారు. నేరుగా పురిటి గదిలోకి వెళ్ళాడు. యశోద పక్కలో తను తీసుకువెళ్ళిన శిశువును పడుకోబెట్టి, ఆమెకు పుట్టిన పాపను తన చేతుల్లోకి తీసుకుని, ఒక్క క్షణం తన బిడ్డవంక తదేకంగా చూసి చెమ్మగిలిన కళ్ళతో గిర్రున వెనక్కి తిరిగి బయటకు వచ్చాడు.

నడుస్తున్నాడే కాని మనసంతా నల్లనయ్య మీదే వుంది.

మళ్ళీ ఆయన కారాగారం చేరుకోగానే తలుపులన్నీ మూసుకున్నాయి. తను తెచ్చిన పాపను దేవకి పక్కన వుంచగానే వసుదేవుడి చేతులకు మళ్ళీ సంకెళ్ళుపడ్డాయి. అంతలో పాప కెవ్వుమంది. ఆ ఏడుపుకు కావలి వాళ్ళు మేలుకున్నారు. గబగబ కంసుడి దగ్గరకు వెళ్ళి దేవకీదేవి ప్రసవించిందని చెప్పారు. కంసుడు తత్తరపడిపోయి దేవకీ వసుదేవులున్న చెరసాలకు బయలుదేరాడు. దేవకీ దేవి చేతుల్లో వున్న పసిపాపను కత్తితో నరకడానికి ఉద్యుక్తుడయ్యాడు. దేవకి గుండెలు పగిలేలా ఏడ్చింది. బిడ్డను హృదయానికి హత్తుకుని వెక్కివెక్కి రోదించింది.

కంసుడు చలించలేదు.

చెల్లెలి చేతిలో వున్న పసిబిడ్డను బలవంతంగా లాక్కున్నాడు. పాప కాలు పట్టుకుని గిర గిరా తిప్పి పైకి ఎగరేశాడు. ఆమె కిందపడలేదు.

అంతకంతకూ పైకి వెళ్ళింది. అలా వెడుతూ క్రమక్రమంగా రూపం మార్చుకుంది.

ఎనిమిది చేతులతో, దివ్యాస్త్రాలతో, శూలాలతో శక్తి స్వరూపిణిలా గోచరించింది. అది చూసి కంసుడు హడలిపోయాడు.

ఆమె అతణ్ణి ఉద్దేశించి "నువ్వు దుర్మార్గుడి వి. పసి బిడ్డలన్న కనికరమైనా లేకుండా దేవకికి పుట్టిన ఆరుగురిని సంహరించావు. 'ఆడపిల్ల' అని అయినా అనుకోకుండా నన్నూ హింసిద్దామనుకున్నావు. నిన్ను హతమార్చే వీరుడు పుట్టాడు. తొందరపడకు. అతను నిన్ను యమసదనానికి పంపిస్తాడు. ఇది నిజం'' అని చెప్పి అదృశ్యమైంది.

కంసుడు చేసేది లేక తనకు చావు తప్పదనుకుని రాజ ప్రాసాదానికి వెళ్ళిపోయాడు. ●

(భాగవతం నుంచి)

# పురాణకథలు

ప్రయాగ రామకృష్ణ

## శ్రీకృష్ణ జననం

దేవకీ వసుదేవుల పెద్ద కొడుకు కీర్తిమంతుడు. వసుదేవుడు ఆ కుర్రవాణ్ణి పుట్టిన వెంటనే తీసుకువెళ్ళి కంసుడికి అప్పగించాడు. వసుదేవుని సత్యనిష్ఠకు సంతోషించి "బావా! ఇతనివల్ల నాకు కలిగే అపాయమేమీ లేదు. వీడిని నువ్వు తీసుకువెళ్ళు. మా సోదరికి ఎనిమిదవ పిల్లవాడు కలిగినప్పుడు వాణ్ణి మాత్రం నాకు అప్పగిస్తే చాలు. అతణ్ణి చంపి నేను నా చావును తప్పించుకుంటాను" అన్నాడు కంసుడు.

ఆ తరువాత ఒకసారి నారదుడు కంసుడి మందిరానికి వెళ్ళి ద్రేపల్లెలో వున్న నందుడూ, అతని భార్యలూ, పుత్రులూ, బంధువులూ, దేవతలనీ, వసుదేవాదులు దైవాంశ సంభూతులనీ, విరాట్పురుషుడు వాసుదేవుడు రాక్షసులను సంహరించేందుకు దేవకి గర్భాన పుట్టబోతున్నాడని చెప్పాడు.

కంసుడు తత్తరపడ్డాడు.

నేరుగా వెళ్ళి దేవకీ వసుదేవులను పట్టి బంధించాడు. అంతవరకు వాళ్ళకు కలిగిన బిడ్డలు ఆరుగురినీ నిర్దాక్షిణ్యంగా కత్తికి ఎర చేశాడు. యాదవులతో పగ పెంచుకుని యదు భోజాంధకులకు అధిపతి అయిన తన తండ్రి ఉగ్రసేనుణ్ణి చెరసాలలో పెట్టి సింహాసనాన్ని ఆక్రమించుకున్నాడు. నిరంకుశుడై ప్రవర్తించాడు. బాణుడు, భౌముడు, కేశి, ధేనుకుడు, బకుడు, ప్రలంబుడు, చాణూరుడు, ముష్టికుడు, పూతన, అరిష్టుడు, ద్వివిదుడు వంటి క్రూర రాక్షసులు కంసుడికి అనుచరులయ్యారు. వాళ్ళందరూ కలిసి యాదవులను అనేక రకాల హింసించారు. ఆ బాధలు భరించలేక చాలా మంది మధురాపురం వదలి నిషధ, కురు, కోసల, విదేహ, విదర్భ, కేకయ, పాంచాల దేశాలలో తలదాచుకున్నారు. కొందరు కంసుడితో సఖ్యంగా వుంటూ అతనిని ఆశ్రయించి బ్రతికారు.

దేవకి ఏడవ సారి గర్భవతైంది. హరి అంశతో అనంతుడు దేవకీదేవి గర్భాన ప్రవేశించాడు. శ్రీహరి తనను నమ్ముకున్న యదు వంశీయులకు కీడు కలుగుతుందన్న అభిప్రాయంతో యోగమాయను పిలిచి "భద్రా! దేవకీ వసుదేవులను కంసుడు అమితంగా బాధపెడుతున్నాడు. ఇప్పటికే వాళ్ళ బిడ్డలను ఆరుగురిని పొట్టన పెట్టుకున్నాడు. ఇప్పుడు అనంతుడు దేవకి గర్భాన వున్నాడు. అతనక్కడ పుట్టటం అపాయకరం. నంద గోకులంలో వసుదేవుని మరో భార్య రోహిణి వుంది.

"దేవకి గర్భంలో అనంతుడనే పేరుతో వున్న నా తేజాన్ని రోహిణి గర్భాన ప్రవేశపెట్టు. నేను దేవకికి అష్టమ గర్భాన నా నిజ అంశతో జన్మిస్తాను. అప్పుడు నువ్వు నంద గోపుని భార్య అయిన యశోదకు కూతురిగా ప్రభవిస్తావు. నా మాట మేరకు వసుదేవుడు నన్ను యశోద వద్దకు చేర్చి, యశోద గర్భాన జనించే నిన్ను దేవకికి పాపను చేస్తాడు" అని చెప్పాడు.

యోగ మాయ శ్రీహరికి వినయంగా నమస్కరించి భూలోకానికి చేరింది. దేవకి గర్భంలోని అనంతుడి అంశను రోహిణి గర్భంలో ప్రవేశపెట్టింది. ఆ వెంటనే దేవకికి గర్భం చ్యుతమయింది. అనంతుడి అంశతో రోహిణికి బలరాముడు జన్మించాడు.

తరువాత కొంత కాలానికి భూభారాన్ని తొలగించేందుకై శ్రీమన్నారాయణుడు దేవకీదేవి గర్భాన ప్రవేశించాడు. గర్భంలో హరి తేజం వుండటంవల్ల దేవకీదేవి మహా అందంగా వుంది. కంసుడికి ఈ సంగతి తెలిసింది. దేవకీదేవికి అది అష్టమ గర్భమన్న విషయం కూడా అతనికి స్ఫురణకు వచ్చింది. అశరీర వాణి పలుకులు యథార్థం కాబోతున్నాయని గ్రహించి నిలువెల్లా కంపించాడు. చెల్లెల్ని చంపటమా, మానటమా అన్నసంశయం కూడా కలిగింది. 'ఆడదాన్ని వధించడమే పాపం. అందులోనూ చెల్లెల్ని, పైపెచ్చు నిండు చూలాలిని చంపటం వల్ల సర్వసంపదలూ పోయి, కీర్తి నశిస్తుంది. స్త్రీ హత్యా పాతకానికి పాల్పడ్డవాడు బ్రతికి వుండి కూడా చచ్చిన వాడుగానే పరిగణించబడుతాడు' అని తలచి చెల్లెల్ని చంపకూడదని నిర్ణయించుకున్నాడు. దేవకికి పుట్టబోయే పిల్లవాణ్ణి మాత్రం పురిటింటిలోనే చంపాలని తీర్మానించుకున్నాడు. అనుక్షణం అప్రమత్తంగా వుండటం ప్రారంభించాడు.

దేవకికి నవమాసాలూ నిండాయి. ప్రసవ సమయం ఆసన్నమైంది. అది గ్రహించిన బ్రహ్మ రుద్రాదులూ, నారదాది మహర్షులూ దేవకీ వసుదేవులున్న చెరసాల వద్దకు వెళ్ళి దేవకి గర్భస్థుడైవున్న శ్రీహరిని అనేక విధాల ప్రస్తుతించారు. దేవకీదేవిని ఉద్దేశించి "అమ్మా! సాక్షాద్భగవంతుడు శ్రీహరి అనతి కాలంలోనే నీకు కుమారుడై జన్మించబోతున్నాడు. కంసాది రాక్షసులను సంహరించటానికీ, యాదవులను రక్షించడానికీ, సర్వ లోకాలకు మేలు చేకూర్చడానికీ శ్రీమన్నారాయణుడు నీ గర్భాన ఉదయించబోతున్నాడు. నువ్విక నిశ్చింతగా వుండు తల్లీ" అని దీవించి వెళ్ళారు.

ఆ తరువాత కొద్ది రోజులకే శ్రావణ బహుళంలో రోహిణీ నక్షత్రాన అష్టమి రోజున పద్మనాభుడు పసి కృష్ణుడై దేవకి గర్భాన జన్మించాడు. ఆ సమయంలో పుడమి పులకించింది. దేవ దుందుభులు మ్రోగాయి. అప్సర కన్యలు నాట్యం చేశారు. దేవతలు పూల వాన కురిపించారు. వసుదేవుడు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయ్యాడు.

కాని,

పిచ్చితల్లి దేవకే బిగ్గరగా ఏడ్చింది. సిరులొలుకుతున్న తన చిన్నారి బిడ్డను గుండెలకు హత్తుకుని పొర్లి పొర్లి ఏడ్చింది.

YOUR SUGGESTIONS ARE WELCOME TO SERVE YOU BETTER

BE ACTIVE

---

ఆ డబ్బు కాజెయ్యాలి. నువ్వు ప్రయాణికుల్లో కలిసిపోయి నన్నెవడూ పట్టుకోకుండా చూడాలి" పట్టుదలతో అన్నాను. జాని తలూపాడు.

ఆ తరువాత రేపటి వ్యూహం గురించి ఆలోచనల్లో పడిపోయాం.

* * * * *

మర్నాడు ముసలాడి కంటపడకుండా బస్సు స్టాప్‌కి దూరంగా నిలబడిపోయాన్నేను. జానీ పరిగెత్తుకొచ్చాడు నా దగ్గరకు. "దాదా ఈ రోజు ముసలాడొక్కడే పాకెట్‌తో వస్తున్నాడు. మన పని కొంత తేలికవుద్ది" అన్నాడు. నేను తలూపా. 40 నంబరు బస్సొచ్చింది. ముసలాడు ముందెక్కాడు. జానీ, నేను చివర్నెక్కాం. కొద్ది సేపట్లో మేమిద్దరం ముసలాడి వెనక నిలబడ్డాం. బస్సు కుదుపుల్లో చాకచక్యంగా వాడి పక్క జేబులోని పాకెట్ కొట్టేసాం కాని, వాడు అది గమనించాడు. దొంగా... దొంగా... అని అరవటం మొదలెట్టాడు. ఈసారి ఆలస్యం చేయకుండా జాని సహాయంతో వేగంగా ఉన్న బస్సులోంచి బయటికి దూకేసా. రెండు మూడు సందుల్ని, రెండు ఆటోల్ని మార్చి శివనగర్‌లోని ఓ చిన్న హోటల్‌లో కూర్చున్నాను. జానీ మరో అర గంటలో వస్తే, దానిని పంచుకొని హైదరాబాద్‌కో, విజయవాడకో వెళ్లిపోవాలని ప్లాన్ వేసుకొన్నాం. గుండె దడ తగ్గాక మెల్లగా పాకెట్ విప్పాను. అంతే ఈసారి నా గుండె ఆగిపోయినంత పనైంది. అరగంటలో జానీ రానే వచ్చాడు. మూడు పాకెట్ల సిగరెట్లు కాల్చాను. జానీ నాకెదురుగా కూర్చోగానే అన్నాను "జానీ ఆ ముసలాడు మనల్నిద్దర్ని ఫూల్స్ చేసాడు."

"అవును దాదా. నీవు పారిపోగానే వాడు ఏడ్చి, అరిచి, వాడి ఫామిలీ సెంటిమెంటల్ స్టోరీ చెప్పి బస్సులో వెయ్యి, పదిహేను వందల్దాక అడుక్కున్నాడు. బయట కూడా మరో 500 రూపాయిలు అడుక్కోవచ్చు. పాకెట్‌లో నలభై వేలున్నాయన్నాడు. పరవాలేదు చెరో 20 వేలు వస్తాయన్న మాట" ఆనందంగా అన్నాడు జానీ.

"చందా అడుక్కున్నాడా! పైగా నలభై వేలున్నాయన్నాడా ఆ పాకెట్‌లో?!" ఆశ్చర్యంగా నోరు తెరిచా.

"ఏం నలభై వేలకంటె తక్కువున్నాయా! ఏవి ఇటివ్వు" అన్నాడు చేయి చాస్తూ.


"నువ్వే చూడు" పాకెట్ వాడికందించా.

వాడు దాన్నిప్పి "ఇదేమిటి ఇదేదో పురుగుల మందులా ఉంది" అన్నాడు.

"అవును గమాక్సిన్! మామూలుగా ఇళ్లల్లో చీమలు చావడానికి వేస్తారు. అదే ఆ ముసలాడి పాకెట్‌ని కొట్టేసి నేను సంపాదించిన నలభై వేలు" అన్నాను బాధగా.

వాడి పాకెట్ కత్తిరించినప్పుడే నాకు మెత్తగా తగిలేత్తే అనుమానమొచ్చింది. కాని ఆ గొడవలో దాన్ని అంతగా పట్టించుకోలేదు. ఇప్పుడు నిజమైన దొంగ వాడో, నేనో అర్థం కాలేదు నాకు.

జానీ ఇంకా తెరిచిన నోరు మూయనేలేదు.



# Viswam & Associates

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-499-9825
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services "A-Team"* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with a large number of **Fine Insurance Carriers and Investment Brokers** such as *Robert W. Baird Co. Inc.*, (*Member of New York Stock Exchange*).

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Short Pay Life Plan
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan

**INVESTMENT PRODUCTS**

*Stocks, Bonds, Mutual Funds
*Tax Sheltered Limited Partnerships

**RETIREMENT PLANS**

*Keogh Plans
*IRA
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
*Funding Options - Securities and CDs*

**ANNUITIES**

*Fixed & Variable

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

CHAND PALACE

FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling
To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES
Prepared With Mild, Medium Or Hot Spices
Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

MasterCard VISA American Express

539-7433
79 Washington Street, Morristown
(Route 24 West)

Enjoy Our Special Buffet Lunch
Wednesday & Friday

BRING YOUR OWN WINE

$6.00 OFF
ANY DINNER CHECK For 2 Or More People
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

$3.00 OFF
ANY LUNCHEON CHECK ($10.00 And Up)
Excluding Buffet
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

$3.00 OFF
ANY TAKE-OUT ORDER ($10.00 And Up)
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

# ఇందుప్రియ

సరికొత్త సీరియల్ నవల



పోటిబండ్ల విజయలక్ష్మి

పోటిబండ్ల విజయలక్ష్మిగారు యింతవరకు 15 పైగా నవలలు, ఎన్నో కథానికలు, కవితలు వ్రాశారు. వనితా జ్యోతి, మయూరి, చిత్రభూమి మొదలయిన సంచికలకు పత్రికా ప్రతినిధిగా వుంటూ ఎన్నో వ్యాసాలు వ్రాశారు. ఎంతో మంది ప్రముఖులతో ఇంటర్వ్యూలు చేసి ప్రచురించారు. మన తెలుగుజ్యోతిలో ప్రచురణకై తాము రచించిన సరికొత్తనవల "ఇందుప్రియ" ఇచ్చారు. ప్రస్తుతము అమెరికా పర్యటనగా విచ్చేస్తున్నారు. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, తెలుగుజ్యోతిలోని ఈ ప్రథమ సీరియల్‌ను పాఠకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాము.

ఇందుప్రియ హడావుడిగా కాలేజ్‌కు బయలుదేరింది. మధ్యలో వసుధ వాళ్ళింటికి వెళ్ళి, దాన్ని కలుపుకొని వెళ్ళాలి. అందుకే ఓ అరగంట ముందుగానే యింటి దగ్గరనుంచి బయలుదేరుతుంది. దారి పొడుగుతూ కబుర్లు చెప్పుకుంటూ ఎలాగో లెక్చరర్ వచ్చేటయానికి క్లాస్‌రూమ్ చేరుకుంటారు పైగా ఆరోజు ఫస్ట్ పీరియడ్ క్లాసులేదు. ఇంకేం జాలీగా గార్డెన్‌లో కూర్చుని కబుర్లు చెప్పుకోవచ్చు అనుకున్న ఇందుప్రియ, వసుధ యిల్లు చేరుకుంది.

ఇంకా నెమ్మదిగా జడలల్లుకుంటున్న వసుధను చూస్తే వళ్ళు మండింది, ఇందుకు.

"ఇంకా నీ సింగారింపు కాలేదా? ఈవేళ కాలేజ్‌కు వెళ్ళే ఉద్దేశ్యం లేదా తీరిగ్గా తయారవుతున్నావు? టైమెంత అయిందో తెలుసా?" అని ప్రశ్నలవర్షం కురిపిస్తున్న ఇందువైపు నవ్వుతూ చూసి

"అమ్మయ్య అయిందా నీ ప్రశ్నోత్తరమాలిక? తల్లీ ఈ రోజు ఫస్టవర్ క్లాస్ లేదుకదాని కొంచెం లేట్‌గా లేచాను. ఏ పోరు తప్పినా, నీ పోరు తప్పదన్న విషయం మరచిపోయాను. అందుకే దీనురాలిని మన్నించి విడిచిపెడితే, అయిదు నిమిషాల్లో అమ్మగారి ముందు రెడీగా నిలబడతాను, ఓకే" అంటున్న వసుధ నవ్వుతో శృతి కలుపుతూ

"ఊ! ఊ! త్వరగా కానియ్!" అంది ఇందు. అన్నట్లుగానే మరో అయిదు నిమిషాల్లో యిద్దరూ కాలేజ్‌కు వెళ్ళే రోడ్‌మీద వున్నారు.

"నిన్న సాయంత్రం నేనింటికి వెళ్ళిపోయాను కదా! ఏంటే విశేషాలు? క్రొత్త పాఠాలేమైనా చెప్పారా?" అంది వసుధ.

"అహ! సరికొత్త పాఠం చెప్పారు తెలుగు ప్రొఫెసర్‌గారు. శకుంతలా దుష్యంతం. పైగా రేపు రాబోయే రిపబ్లిక్‌డేన, దాన్ని మనం ప్రదర్శించాలట కాలేజ్‌లో. ఆర్టిస్టుల ఎన్నికకూడా నిన్ననే జరిగిపోయింది. నువ్వు అనవసరంగా మిస్ అయ్యావు" అని దిగులుగా అంటున్న ఇందువైపు నవ్వుతూ చూసి

"నేను మిస్ అయినా ఫర్వాలేదు. కానీ, యింతకీ నీ పేరివ్వావా? నా మొఖం, నువ్వు లేకుండా డ్రామా వేసే ధైర్యం ఎవరికుంది? ఇంతకీ శకుంతల నువ్వే అయ్యుంటావు. మరి దుష్యంతుడు ఎవరు?" అని ఉత్సాహంగా అడుగుతున్న వసుధవైపు నవ్వుతూ చూస్తూ

"అయిపోయినవా ప్రశ్నలు? నువ్వన్నట్లు శకుంతల నేనే! దుష్యంతుడు మన క్లాసుమేట్ కృష్ణ! ఎలా వుంటుందంటావు మా జంట?"

"బ్రహ్మాండంగా ఉంటుంది. నిజానికి మీరిద్దరూ నిజ జీవితంలో కూడా జంట కాగలిగితే చూడ ముచ్చటగా ఉంటారు. స్టాప్ ప్లీజ్! ఇలాంటి పిచ్చికబుర్లు నాకు చెప్పకు. నాకు గొప్ప ఆర్టిస్టను కావాలనే తపన వుంది. ఏ నాటికైనా గొప్ప కళాకారిణిని కాగలగటమే నా లక్ష్యం. పెళ్ళికేముంది? ఎవరు పడితే వాళ్ళు చేసుకుంటారు. పిల్లల్ని కంటారు ఛా! అలా ఏ గుర్తింపు లేకుండా, ఓ సామాన్యమైన ఆడపిల్లలా పెళ్ళి చేసుకొని పిల్లల్ని కనడం ఐ డోంట్ లైకిట్. నాకో గుర్తింపు కావాలి. ఓ ప్రత్యేకత కావాలి. నన్ను చూసి అవిడే గొప్ప కళాకారిణి ఇందుప్రియ అని సామాన్య ప్రజానీకమంతా మురిసిపోవాలి. అందరిలో నా స్థానం ప్రత్యేకంగా తెలియాలి అప్పుడే నాకు తృప్తి, మనశ్శాంతి" అని కలల్లో తేలిపోతూ చెబుతున్న ఇందువైపు గుడ్లప్పగించి చూస్తూ లాన్‌లో కూర్చుంది వసుధ.

"ఇందూ! పెళ్ళి చేసుకోడం, పిల్లల్ని కనడం చాలా తేలిక విషయాలుగా కనబడుతున్నాయా నీకు? ఆ భాగ్యం మన దేశంలో ఎందరు ఆడపిల్లలకు అందుబాటులో ఉందంటావు? పెళ్ళి చేసుకొని చక్కని జంట, ఒకరి అభిప్రాయాలు ఒకరు గౌరవిస్తూ చూసేవాళ్ళందరికీ ఆదర్శప్రాయంగా ఉంటారు ఆ దంపతులు! అనిపించుకోగలగటం అంత తేలికైన విషయాలు కావు. దానికి ఎన్నో క్వాలిఫికేషన్స్ కావాలి. అది కావాలనుకోగానే అందరికీ అందుబాటులోకి వచ్చే వరం కాదు. అభిప్రాయాలూ, ఆదర్శాలు కలిసిన అనుకూలుడైన భర్త దొరకటం కూడా అదృష్టంమీదే ఆధారపడి ఉంటుంది అలా దొరకని రోజు, జీవితమే దుర్భరమవుతుంది. నామట్టుకు నాకు చక్కని భావాలు కలిగి, నన్ను అర్థం చేసుకోగల భర్త దొరికితే చాలు అతని జీవితంలో వెన్నెలపువ్వులు పూయించి, నా బ్రతుక్కో సార్థకతనూ, అర్థాన్నీ కల్పించుకొని, చక్కని గృహిణి అనిపించుకోగలిగితే అంతే చాలు. అంతకంటే పెద్ద ఆశలు నాకేమీ లేవు. మా నాన్న చేసే అసిస్టెంట్ డైరక్టర్ ఉద్యోగానికి అందుబాటులో వున్న వరుడికోసం అప్పుడే ప్రయత్నాలు మొదలుపెట్టారు ఇందూ! ఈ పరీక్షలవ్వగానే పెళ్ళి చేయాలనుకుంటున్నారు" ఒక్కసారిగా తన మనసులో వున్న భావాలన్నీ చెప్పేసి ఇందువైపు చూసిన వసుధకు, ఇందుప్రియ ఏదో ఆలోచిస్తూ వుండటం కనిపించింది.

"ఏమిటే ఇందూ! ఏమిటాలోచిస్తున్నావు?"

"ఆ! ఆహా! ఏమీ లేదే వసూ! నీ భావాలూ, నా భావాలూ పూర్తిగా వ్యతిరేకం అయినా మనిద్దరం ప్రాణస్నేహితులం. పోనీలే నీ అభిప్రాయాలు నీవి, నా అభిప్రాయాలు నావి. ఏది ఏమైనా మన స్నేహంలో మాత్రం ఎప్పటికీ మార్పు రాకూడదు. ఒకవేళ నువ్వు పెళ్ళయి దూరంగా పోయినా మనలో ఇప్పటి దనుపూ స్నేహం యిలాగే వుంటాయనీ నువ్వు ఎప్పటికీ నా ప్రియ వసుగానే వుంటానని, నాకు మాటివ్వు" అంటున్న ఇందు కళ్ళలో నీళ్ళూరాయి.

"ఛా! నీకేమైనా పిచ్చా ఇందూ? మన స్నేహంలో మార్పెందుకు వస్తుంది? చిన్నప్పటినుంచీ ఒక్కటిగా తిరిగాము ఒకే స్కూల్లో, ఒకే కాలేజ్‌లో యిన్నేళ్ళూ చదివాము, ఒక్క రోజైనా ఒకరిని విడిచి ఒకళ్ళం వుండలేము. భౌతికంగా ఏవేవో కారణాలవల్ల దూరం రావలసి వచ్చినా మన మనసులెప్పుడూ దగ్గరగానే వుంటాయి ఇందూ! ఆ విషయంలో నీకు సందేహమక్కరలేదు" అంటున్న వసుధ కళ్ళలో కూడా నీళ్ళూరడం చూసిన ఇందుప్రియ తేలిగ్గా నవ్వేస్తూ "పూరికే అన్నానే వసూ! మన స్నేహంమీద నాకు అపారమైన నమ్మకముంది. అది ఎట్టిపరిస్థితుల్లోనూ చెదరదు. నిన్న సాయంత్రం కాలేజ్ ఎగ్గొట్టి వెళ్ళావెందుకు? ముందది చెప్పు?" అని మామూలుగా నవ్వుతూ అడిగిన



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE AND PENSION SERVICES

**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

EOL Plan

| Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

రోజూ రిహార్సల్స్ జరుగుతున్నాయి. ఒక్కోరోజు ఒక్కో మెట్టుగా కృష్ణకు ఇందుతో స్నేహం పెరుగుతూ వుంటే, అతని మనసులో ఆమె స్థానం మరింత గట్టిపడుతోంది నవ్వుతూ గలగలా మాట్లాడే ఇందు మొఖంవైపే చూస్తూ "నిజంగా ప్రొఫెసర్ అన్నట్లు మీరు బోర్న్ ఆర్టిస్ట్ ఇందుప్రియా! మీతోపాటు నటించే అవకాశం కలగటం నాకు... నాకు నిజంగా చాలా ఆనందంగా వుంది. ఇంకా సన్నిధిలో మాటలకోసం తహతహలాడుతూ వస్తుంది కృష్ణకు. ఇంటిదగ్గర వున్నప్పుడు ఇందుతో యిలా మాట్లాడాలి ఈ రోజు, అని ప్లాన్ వేసుకుంటాడు. తీరా ఆమెను చూసి, ఆమె మాటలు విని మూగవాడిలా అయిపోతాడు తన మూగ ఆరాధన ఇందుకు తెలిసేదెలా? ఈ సంవత్సరంలో డిగ్రీ అయిపోతుంది. ఆ తర్వాత ఇందు చదువుతుందో లేదో ఈలోపే తన మనసేమిటో తెలిపి ఆమె అభిప్రాయాన్ని గ్రహించాలి. కానీ ఎలా? ఎదురుగా ఆమె కనిపించగానే అడగాలనుకున్నవన్నీ మర్చిపోతాడు. ఇది ఒక తీరని సమస్యగా తయారైంది కృష్ణకు తన ఫ్రెండ్స్ అంతా రిహార్సల్స్ చూసిన దగ్గరనుంచీ,

"ఒరే కృష్ణా! ఇందుప్రియా నువ్వు చక్కటి జంటరా. మాడ ముచ్చటగా ఉన్నారు. పనిలో పని ప్రేమాయణం సాగించి పెళ్ళిలోకి దించెయ్యరాదూ!" అంటూ కృష్ణను మరింత ప్రోత్సహిస్తున్నారు.

నిజానికి అప్పటికే కృష్ణ మనసు ఇందు కంకితమైంది ఎలాగైనా ఇందును తన జీవితేశ్వరిని చేసుకోవాలన్న సంకల్పం కృష్ణలో రోజు రోజుకూ పెరిగి పెద్దదవుతోంది.

ఆ రోజే "శకుంతలా దుష్యంతం" నాటకం. తన నెచ్చెలులతో స్టేజీమీదకు వచ్చిన ఇందుప్రియ సాక్షాత్తూ శకుంతలలాగే కనిపించింది. ఆ అభినయం చూసి ప్రేక్షకులు ముగ్ధులవుతున్నారు. ఇంతటి నటి మన కాలేజీలో వున్నదంటే, మన క్లాస్‌మేటంటే ఎంత గొప్ప? అని ఇందు స్నేహితురాళ్ళంతా మురిసిపోతున్నారు. ఇక వసుధ సంగతి చెప్పనే అక్కర్లేదు.

దుష్యంతుడిగా కృష్ణ కూడా ఆ పాత్రకు జీవం పోశాడు. శకుంతలగా ఇందును చూస్తున్న కృష్ణ నిజంగానే ఆమెలో ఓ ప్రేయసిని చూడగలిగాడు. అనురాగపూరితమైన ఆమె చూపుల్లో చూపు కలిపిన కృష్ణకు జగమంతా ప్రేమమయంగా తనూ, తన ప్రియ బాంధవి తప్ప తమ ముందు మరెవరూ లేరన్న భావం కలిగించి. దానితో అంతా అభినయంలా కాక నిజంగా జరుగుతున్న భావావేశంలో కొంత ఓవర్‌గానే చేశాడు ఇందుప్రియకు కొంత యిబ్బందిగా పరిణమించినా, తన నటన ఎక్కడ దెబ్బ తింటుందోనని అతనికి అనుగుణంగా, చేరువగా హత్తుకుపోయినట్లే నటించింది.

అది చూసి కొందరు కొంటెకుర్రాళ్ళు ఈలలు వేసి, క్లాప్స్ కొట్టి హంగామా చేసినా వాళ్ళిద్దరిలో ఎవరూ తొణకలేదు.

తన వేలినున్న ఉంగరం తీసి శకుంతల చేతికి పెడుతున్నప్పుడు కృష్ణ వొళ్ళు ఒక్కసారి జలదరించింది ఓ రకంగా ఇందుకూ, తనకూ గాంధర్వ వివాహం అయిపోయినట్లే అనిపించింది. ఆ రోజు కార్యక్రమాల్లోంటిలోకీ హైలైట్ వాళ్ళ డ్రామా అయితే ఆ నాటి కార్యక్రమాల్లో ఉత్తమ నటిగా బహుమతి ఇందు అందుకుంది. ఉత్తమ నటుడిగా కృష్ణ బహుమతి అందుకున్నాడు. ప్రోగ్రాం అయిపోయిన తర్వాత అంతా వచ్చి అభివందనలవర్షం కురిపిస్తుంటే కృష్ణకు ఇందుప్రియతో ప్రత్యేకంగా మాట్లాడే అవకాశం దొరకలేదు.

ప్రిన్సిపాల్ ఇందుప్రియను ఆకాశానికి ఎత్తివేస్తూ చాలా గొప్పగా మాట్లాడారు. చిరంజీవి ఇందుప్రియకు నటిగా ఉజ్వలమైన భవిష్యత్ వుందని అభినందిస్తూ ఆశీర్వదించారు.

ఆ మర్నాడు కాలేజీకి రాగానే కృష్ణను వెదుక్కుంటూ వెళ్ళింది ఇందుప్రియ.

"కృష్ణా! హడావుడిలో మీ రింగ్ యివ్వడం మరచిపోయాను ఆర్టిఫిషియల్ రింగేమోనని తీసి ఎక్కడా పడెయ్యలేదు. అంతవరకూ సంతోషించాలి" అంది నవ్వుతూ.

"ఫర్వాలేదు. ఫస్ట్‌అవర్ క్లాసు లేదుగా కాఫీ త్రాగి వద్దాం పదండి" అంటున్న కృష్ణతోపాటు అడుగులు వేసింది ఇందుప్రియ

"రాత్రి మీ నటన అమోఘంగా వుందట. నిజానికి నా నటనకంటే మీ నటనే బావుందట" అని కృష్ణవైపు చూసి నవ్వుతూ చెబుతున్న ఇందుప్రియ మాటలకు పెద్దగా నవ్వేస్తూ

"అబద్ధం! ఈ మాట ఎవరూ అనలేరు. మీరు కల్పించి చివర 'ట' చేర్చారు. ప్రిన్సిపాల్‌తోసహా మిమ్మల్నే మెచ్చుకున్నారు నిజం చెప్పాలంటే.... నేను.... నేను అసలు నటించలేదు.... గార్డెన్‌లో ఓ నిముషం నుంచుంటూ అన్నాడు కృష్ణ మళ్ళీ.

"ఇందుప్రియా! మీరు మరోలా అనుకోకపోతే మీకు ఆ రింగ్ ప్రజెంట్ చేయాలనుకున్నాను. అది తిరిగి యిచ్చేస్తే నేను చాలా బాధపడతాను" అని దీనంగా తనవైపు చూస్తూ అంటున్న కృష్ణవైపు విచిత్రంగా చూసింది ఇందుప్రియ.

అంతలోనే తనని తాను స్వాధీనంలోకి తెచ్చుకొని తేలిగ్గా నవ్వేస్తూ.

"మీరివ్వడానికి సిద్ధంగా వున్నా అంతటి విలువైన ప్రజెంట్ నేనెలా స్వీకరిస్తాను? మరేదైనా చిన్న బహుమతి యివ్వండి తీసుకుంటాను. ఇంత విలువైన గోల్డ్‌రింగ్, నో.... నేను తీసుకోలేను.

"లేదు ఇందుప్రియా! ఆ రింగ్ నేను యిచ్చేటప్పుడు మళ్ళీ తీసుకుందామని యివ్వలేదు. నా సంతృప్తికోసం మీరది స్వీకరించక తప్పదు. నా దృష్టిలో ఆ రింగ్ విలువకంటే అది మీకిచ్చిన క్షణం విలువైంది. అందుకే ప్లీజ్ కాదనకండి" అంటూ ప్రాధేయపడుతున్న కృష్ణవైపు చూసి ఇందుప్రియ మారుమాట్లాడకుండా ఆ రింగ్‌ను మళ్ళీ తన వేలికి తగిలించుకుంది చిన్నగా నవ్వుతూ.

"థాంక్యూ! థాంక్యూ సోమచ్ ఇందుప్రియా!" అన్నాడు తృప్తిగా మెరిసే కళ్ళతో ఇందువైపు చూస్తూ.

"ఎందుకూ? నేను చెప్పవలసిన థాంక్స్ మీరు చెబుతున్నారేమిటీ?"

"నా మాట కాదనకుండా నా బహుమతి స్వీకరించినందుకు"

"మీ మాట కాదనలేదంటే దానివల్ల నాకు లాభమేకానీ నష్టం లేదు కదండీ! మీరు శ్రీమంతులు. మీకు ఈ ఉంగరం విలువ తేలిగ్గా అనిపించవచ్చు కానీ నాకు ఇది చాలా విలువైన బహుమతి" అంటూ నవ్వుతూ నడుస్తున్న ఇందునుసరించాడు కృష్ణ. కాంటీన్‌వైపుగా నడుస్తున్న యిద్దరూ ఎవరి ఆలోచనల్లో వాళ్ళున్నారు.

